Vol: 07 Issue-8 1 June - 2025

# ఐ ఏసియా న్యూస్
i Asia News
www.iasianews.net

అలరించే వార్తలు.. అందాల బొమ్మలు.. ఆకట్టుకునే కథనాలు..
విదేశాల్లో నివసిస్తూ మాతృరాష్ట్రంపైనే మనసు పెట్టుకున్న
ఎన్నారైల కోసం...
విదేశాల్లో ఉన్న భారతీయులు ముఖ్యంగా మన తెలుగువారికి ఉపయోగపడే వార్తలు, విశేషాలతోపాటు... జన్మభూమితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ... అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు అవసరమైన సమాచారాన్ని అందించే దిక్సూచి..




# మనం కలిసికట్టుగా పని చేద్దాం

## నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ పిలుపు

ఢిల్లీలో ఇటీవల జరిగిన నీతి ఆయోగ్ పాలక మండలి 10వ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సారథ్యం వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి తన ప్రసంగంలో కేంద్రం, రాష్ట్రాలను 'టీమిండియా'గా అభివర్ణించారు. అవి కలసికట్టుగా పని చేస్తే ఏ అభివృద్ధి లక్ష్యమూ అసాధ్యం కాబోదని ధీమా వెలిబుచ్చారు. భారతదేశం అభివృద్ధి చెందడం ప్రతి భారతీయుడి కల అని అన్నారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే భారతదేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇది 140 కోట్ల మంది దేశప్రజల ఆకాంక్ష. మనం అభివృద్ధి వేగాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం, అన్ని రాష్ట్రాలు టీమిండియా లాగా కలిసి పనిచేస్తే, ఏ లక్ష్యం అసాధ్యం కాదని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

వికసిత భారత్ - 2047 థీమ్‌తో ఈ భేటీ సాగిందని, 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ప్రతినిధులు భేటీలో పాల్గొన్నట్టు నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం వెల్లడించారు. పశ్చిమబెంగాల్, బిహార్, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలు పాల్గొనలేదని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ముఖ్యమంత్రులతో మోదీ సమావేశమవడం ఇదే తొలిసారి. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రం ఏర్పాటయ్యేలా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు. ప్రతి రాష్ట్రం ప్రపంచ ప్రమాణాల ప్రకారం కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని, అక్కడ అన్ని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని ప్రధాని మోదీ కోరారు. ఒక రాష్ట్రం: ఒక ప్రపంచ గమ్యస్థానం విధానం పర్యాటకాన్ని

...మిగతా 5వ పేజీలో ▶

INDUS SYNERGY PARTNERS

Where Legal Strength Meets Global Strategy

LEGAL WISDOM | GLOBAL VISION
INDUS SYNERGY PARTNERS

CONTACT US

+1 (361) 910-5313
+1 (361) 910- 3199
www.indussynergypartners.com
info@indussynergypartners.com

Have you ever asked yourself-
"Do I need to fly to India for legal matters?"
Or,
"How can I trust someone with my property, business, or family issues back home?"

Now you don't have to.

**IndUS Synergy Partners brings** India's top legal minds and international business acumen right to your doorstep in the U.S.—saving you time, money, and stress.

**Meet Our Founders:**
Sr. Advocate Gaanesh R. Daalvi – Renowned High Court lawyer with Pan-India litigation experience.
KaantiSuresh Shetty – Global business coach, investor, and consultant with 25+ years across the U.S., A, Dubai, Qatar, Bahrain, Australia, and India.

**Our Services**
- Family & Matrimonial Law
- Corporate & Business Law
- Criminal Defense
- Real Estate & Property Disputes
- Cross-Border Startup Formation
- Investment Structuring

We offer comprehensive solutions tailored for NRIs, U.S.-based entrepreneurs, and families navigating legal challenges in India without the hassle of international travel.



**Why IndUS Synergy Partners?**

•Pan-India legal representation from a trusted High Court Advocate.

•Strategic global insight from a seasoned business leader.

•Personalized, hands-on service, right from the U.S.

Let us be your partner from conflict to clarity, from idea to enterprise.

**IndUS Synergy Partners**
**Legal. Business. Seamless.**






















# TECHCONNEX 2025 Celebrates 10th Anniversary with Grand Success

The 10th annual TECHCONNEX 2025, organized by the U.S. India Chamber of Commerce DFW, concluded triumphantly with a spectacular celebration at the Hilton Granite Park in Plano. The event drew over 400 technology professionals, entrepreneurs, and leaders, engaging them with insightful discussions and keynote speeches. The audience was captivated by prominent keynotes from Matt Creason, Co-founder of ShiftKey, and Raj Koneru of Kore.ai. Industry leaders on the Tech Investor Panel shared invaluable insights. Panelists included Matthew Verghese (Texas Stock Exchange), Ansley Carlislele (Mark Cuban Companies), and Vikram Taneja (AT&T Ventures). The CIO Panel featured an esteemed lineup: Kala Ramachandra (US Foods), Ajay Gupta (Cencora), and Ran Zach (Amdocs). Organizers extended their sincere gratitude to all the sponsors, the Chamber staff, and the Hilton Granite Park team for their contributions to the event's success.




# మీ సేవలో...

# ఇండస్ సినర్జీ భాగస్వాములు



ఇండస్ సినర్జీ పార్ట్నర్స్ వారు అటు అమెరికాలోనూ, ఇటు ఇండియాలోను తమ కస్టమర్లకు అవసరమైన అన్నిరకాల సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కుటుంబానికి సంబం ధించిన వివాదాలు, వివాహానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి, కార్పొరేట్స్, వ్యాపార సంబంధమైన వివాదాల పరిష్కారానికి, రియల్ ఎస్టేట్, ఆస్తి వివాదాలకు సంబంధించి, క్రిమినల్ డిఫెన్స్‌కు సంబంధించి, క్రాస్, బోర్డర్ స్టార్టప్ నిర్మాణం, పెట్టుబడి వ్యవహారాలకు సంబంధించి తగిన సూచలనలు, సలహాలను, పరిష్కారాలను అందించే సంస్థగా ఇండస్ సినర్జీ పార్ట్నర్స్ మీ ముందుకు వచ్చింది. భారతదేశంలో మీ అన్ని అవసరాలకు నిపుణులైన చట్టపరమైన పరిష్కారాలను సంస్థ అందిస్తుంది. అలాగే అమెరికాలోని భారతీయులకు కూడా సేవలను అందిస్తుంది. సంప్రదింపులకోసం ఏ విధమైన రుసుమును వసూలు చేయరు. లీగల్ విస్డమ్ గ్లోబల్ విజన్ డిఎల్ఎల్ ఇండస్ సినర్జీ పార్ట్నర్స్ మీకు సేవలు చేసేందుకు సిద్ధంగా ఉంది. చట్టపరమైన విషయాల కోసం నేను భారతదేశానికి విమానంలో వెళ్లాల్సిన అవసరం ఉందా?" అని మీరు ఎప్పుడైనా మిమ్మల్ని మీరు ప్రశ్నించుకున్నారా? లేదా,

'నా ఆస్తి, వ్యాపారం లేదా కుటుంబ సమస్యలతో నేను ఇంట్లో ఎవరినైనా ఎలా నమ్మగలను? అని భావించేవారికి ఈ సంస్థ మీకు అండగా ఉంది సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరిస్తుంది. ఇండస్ సినర్జీ పార్ట్నర్స్ భారతదేశంలోని అగ్రశ్రేణి చట్టపరమైన నిపుణులను మరియు అంతర్జాతీయ వ్యాపార నిపుణులను అమెరికాలోని మీ ఇంటి వద్దకే తీసుకు వస్తుంది. మీ సమయం, డబ్బు మరియు ఒత్తిడిని ఆదా చేస్తుంది. ఇందుకోసం మీరు చేయవలసినది మమ్మల్ని కలవడమే.



**సీనియర్ అడ్వకేట్ గణేష్ ఆర్. దాల్వి:** దేశవ్యాప్త వ్యాజ్యాలలో అనుభవం ఉన్న ప్రఖ్యాత హైకోర్టు న్యాయవాది.

**కాంతిసురేష్ శెట్టి:** గ్లోబల్ బిజినెస్ నిపుణులు, దుబాయ్, ఖతార్, బహ్రెయిన్, ఆస్ట్రేలియా మరియు భారతదేశం అంతటా 25ం సంవత్సరాలతో గ్లోబల్ బిజినెస్ కోచ్, ఇన్వెస్టర్ మరియు కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తున్నారు.



ఇండస్ సినర్జీ భాగస్వాములతో మీరు కలవడం వల్ల ఎన్నో సమస్యల నుంచి మీరు బయటపడవచ్చు. ఇతర విషయాలకోసం మా వెబ్‌సైట్‌ను చూడండి. లేదా మమ్మల్ని సంప్రదించండి.

**ఫోన్ 1(361)910-5313, 1(361)910-3199**

**www.indussynergypartners.com**

## ఆరు వరుసలుగా ఆర్ఆర్ఆర్ పనులు




రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్)ను నాలుగు వరుసలకు బదులు ఒకేసారి ఆరు వరుసలుగా నిర్మించాలని భావిస్తున్న ఎన్‌హెచ్ఏఐ.. ఇంటర్‌ఛేంజ్ స్ట్రక్చర్లు, వంతెనలు, అండర్‌పాస్‌లున్న చోట మాత్రం 8 లేన్లతో రోడ్డును నిర్మించాలని నిర్ణయించింది. ప్రధాన క్యారేజ్‌వే (రోడ్డు) ఆరు వరుసలుగా నిర్మించటం ఖరారైతే, వంతెనలుండే చోట 8 వరసలుగానే నిర్మించనున్నారు. మొదటగా నాలుగు లైన్లుగా విస్తరించాలని అనుకున్నా.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్ణయం మార్చుకున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. సంగారెడ్డి నుంచి మొదలై నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, యాదాద్రి, భువనగిరి మీదుగా చౌటుప్పల్ వరకు 161.5 కిలోమీటర్ల మేర నార్త్ పార్ట్ నిర్మాణం కానుంది. ఈ రోడ్డు నిర్మాణానికి రూ.7,104.06 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈ పనులను ఐదు ప్యాకేజీలుగా విభజించి గత ఏడాది డిసెంబరులో టెండర్లు పిలిచారు. ఈ ఏడాది ఫిబ్రవరి 14న టెండర్ల దాఖలుకు గడువు ముగిసింది. భారీ ప్రాజెక్టు కావడం, కేంద్ర కేబినెట్?లో ఆమోదం, నార్త్ పార్ట్ లో మరోసారి ట్రాఫిక్ పై సర్వే చేయాలని కేంద్రం ఆదేశించడంతో టెండర్లు ఓపెన్ చేయలేదు. అయితే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆరు లైన్ల నిర్మాణం చేపడుతూనే.. 8 లైన్లకు సరిపడా భూసేకరణ చేపట్టాలని కేంద్రం నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. నాలుగు లైన్ల నార్త్ పార్ట్ రోడ్డు నిర్మాణానికి రూ.7,104.06 కోట్లకు ఎన్ హెచ్ ఏఐ (నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా) టెండర్లు పిలిచింది. ఇందుకు 1,950 హెక్టార్ల భూమి సేకరించారు. రైతులకు పరిహారం కింద రూ.5,100 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించనున్నాయి. భూసేకరణ పూర్తి కాగా ఇటీవలే పర్యావరణ అనుమతులూ వచ్చాయి. భూ సేకరణలో రాష్ట్ర వాటాకు సంబంధించి ఇటీవల బడ్జెట్ లో ప్రభుత్వం తొలి విడతగా రూ.1,250 కోట్లను కేటాయించింది. అయితే మొత్తంగా నాలుగు లైన్లను ఆరు లైన్లుగా మార్చడం, భూ సేకరణ 8 లైన్లకు చేస్తుండడంతో నార్త్‌పార్ట్ నిర్మాణ వ్యయం మరోరూ.2 వేల కోట్లు పెరగనుందని ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెబుతున్నారు.

# మోదీతో సన్నిహితమైన పవన్ కళ్యాణ్



జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇమేజ్ కేంద్రంలో మరింత పెరిగినట్లు కనిపిస్తోంది. కేంద్రంలోని పెద్దలు ఆయనకు మరింత ఇంపార్టెన్స్ ఇస్తున్నట్లే కనిపిస్తోంది. జనసేన పార్టీ అధినేతగా ఆయన ఇప్పటికే చేరువయ్యారు. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రుల దగ్గర ఆయన మంచి మార్కులు కూడా వేయించుకున్నారు. తాజాగా ఎన్డీయే కూటమి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులతో ప్రధాని భేటీ అయ్యారు. ఈ క్రమంలో అందరూ ప్రధానిని ఆకాశానికి ఎత్తేశారు. సహజంగా పవన్ కూడా ఇదే చేస్తారని అందరూ అనుకుంటారు. అచ్చంగా కూడా ఇదే జరిగింది. అయితే.. దీనికి మించి.. రాష్ట్రంలో కేంద్రం అమలు చేస్తున్న పథకాలు.. రాష్ట్రానికి కేంద్రం ఇస్తున్న ప్రోత్సాహం వంటివాటిని పవన్ వివరించారు. ఈ క్రమంలో 555 కోట్లతో గ్రామీణ సడక్ యోజనను ముందుకు తీసుకువెళ్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. ఈ క్రెడిట్ అంతా.. ప్రధాని, సీఎంలదేనని.. అందరి ముందు చెప్పుకొచ్చారు. దేశ ప్రగతికి ప్రధాని మోదీ ఇస్తున్న ప్రాధాన్యతకు 'పీఎం-జన్ మన్' కార్యక్రమమే నిదర్శనమని పవన్ తెలిపారు. 'కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తున్న ఈ కార్యక్రమం ద్వారా అత్యంత వెనుకబడిన గిరిజన సమూహాలు (పీవీటీజీ) నివసించే ఆవాసాలకు రహదారి సౌకర్యం కల్పించగలుగుతున్నాం" అని ఆయన వివరించారు. సహజంగా ఇలాంటివి జరిగినప్పుడు విని ఊరుకోవడం.. రెండు చప్పట్లు కొట్టి అభినందించడం వరకు చేస్తారు. కానీ, అలా అయితే.. పవన్ ఇమేజ్ ఎలా పెరుగుతుందని చెబుతాం. కానీ, తర్వాత విందు సందర్భంగా మాట్లాడిన ప్రధాని.. "పవన్ కు చాలా భవిష్యత్తు ఉంది. దేశానికే ఆయన నాయకుడు కాగల



శక్తిసామర్థ్యాలు ఉన్నాయి. ఆయనను నిశితంగా గమనిస్తున్నా.. చాలా ఫ్యూచర్ ఉంది." అని మోడీ ప్రశంసించడం కాదు.. భుజం తట్టి మరీ ప్రస్తావించడం గమనార్హం.

సహజంగానే రాజకీయాల్లో ఒకరినొకరు పొగుడుకోవడం.. ఉంటుంది. కానీ, వాస్తవాన్ని ఆధారంగా చేసుకుని చేసిన కమెంట్లకు.. ముఖస్తుతిగా చేసిన వ్యాఖ్యలకు తేడా ఉన్నట్టుగానే.. పవన్ విషయంలో మోడీ ఆధారాలను ఆధారం చేసుకుని చేసిన వ్యాఖ్యలు.. పవన్ ఇమేజ్‌ను భారీగా పెంచాయి. సనాతనధర్మం ఒక్కటే ఆయనను మోడీకి చేరువ చేయలేదు. ఆయన అనుసరిస్తున్న విధానాలు, గిరిజనులు, గ్రామాలు అంటూ.. చేపడుతున్న కార్యక్రమాలు వంటివి కూడా.. మోడీకి పవన్ ను చేరువ చేస్తున్నాయి. ఇదే. ఆయన ఇమేజ్‌ను మరోసారి పైపైకి పెంచింది. "దేశం పట్ల ప్రధాని మోడీ నిజమైన ప్రేమ.. నిబద్ధత వంటివి మాకు ఎల్లప్పుడూ స్ఫూర్తి నిస్తుంది." అని పవన్ పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల భేటీలో పవన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానితో కలిసి ఆయన విందులో పాల్గొన్నారు. చాలా మంది నాయకులు ఈ కార్యక్రమానికి వచ్చినా.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పవన్ కల్యాణ్, మహారాష్ట్రకు చెందిన ఎన్సీపీ నేత, డిప్యూటీ సీఎం అజిత్ పవార్, శివసేన నేత, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేలతో ఉన్న టేబుల్‌ను ఎంచుకున్నారు. అంతేకా దు.. పవన్‌ను తనకు పక్కగా కూర్చోబెట్టుకున్నా.. కొద్ది నిమిషాల తర్వాత.. మధ్యలో ఏక్‌నాథ్ షిండే వచ్చి కూర్చున్నారు. దీంతో ఆయనకు పక్కగా పవన్ కూర్చున్నారు. ఈ సందర్భంగా సెల్ఫీలకు కూడా ప్రధాని ఫోజులు ఇచ్చారు. అయితే.. చిత్రం ఏంటంటే.. సహజంగా ప్రధాని ఎవరితోనూ కలిసి భోజనం చేయరు. ఒకవేళ చేసినా.. తూతూ మంత్రంగా తిని వెళ్లిపోతారు. కానీ.. పవన్ కల్యాణ్‌తో కలిసి చేసిన తొలి విందు భోజనంలో ప్రధాని మోడీ.. ఆయనను కుశల ప్రశ్నలు అడిగారు. గొంతు నొప్పి తగ్గిందా? ఇప్పుడు ఆరోగ్యం ఎలా ఉంది? వంటి వివరాలను తెలుసుకున్నారు. అంతేకాదు.. ఈ విందులో ఎన్డీయే పాలిత రాష్ట్రాలకు చెందిన ప్రత్యేక వంటకాలను వండి వార్చారు. వీటిలో ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌కు చెందిన కొన్ని ప్రత్యేక వంటకాలైన గుజరాతీ ఖడి(దీనిని పెరుగుతో తయారు చేస్తారు), ఢోకియా(బియ్యం, వేరుశనగ పిండితో తయరు చేసే వంటకం)లను వడ్డించారు. అయితే.. పవన్ వాటిని వడ్డించుకునేందుకు సిగ్గు పడుతుంటే.. ప్రధాని స్వయంగా జోక్యం చేసుకుని.. "బాగుంటుంది.. తినండి!" అంటూ.. ప్రోత్సహించడంతో పాటు.. "ఇంకా వడ్డించండి.. ఇంకా వడ్డించండి" అంటూ సర్వ్ చేసేవారిని ఆదేశించడంతో.. టేబుల్ చుట్టూ ఉన్న ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లు విరగబడి నవ్వారు. ప్రధాని ఎవరికీ ఇలా వడ్డించరని.. పవన్ అంటే ఆయనకు అభిమానమని అందుకే కొసరి కొసరి మరీ వడ్డించారని ఈ విషయాన్ని చూసిన వారు వ్యాఖ్యానించారు.

# Seeking funds for a noble cause








Groundbreaking Sewa International Gala in Dallas, Texas: Raising Funds and Awareness for Humanitarian ProjectsSewa International, a leading Hindu faith-based, non-profit organization dedicated to humanitarian and community service, successfully held its groundbreaking fundraising gala in Dallas on May 18. The event brought together community leaders, generous donors, supporters, dedicated volunteers to raise vital funds for Sewa International's diverse projects.The evening commenced with Master of Ceremonies Vandana Sirotiya setting a warm and engaging tone. The auspicious lighting of the lamp was performed by the Chairman and CEO of the State Bank of Texas Chandrakant Patel, Chairman and CEO of Mago and Associates Ashok Mago, President of Sewa International DFW Chapter Gitesh Desai, and CEO of PM AM Corporation Pankaj Kumar symbolized the beginning of an evening dedicated to service and compassion.The cultural program began with a graceful Ganesh Vandana, melodious prayer, by Swarlahari, followed by a heartfelt welcome from Desai. A moment of silence was observed in remembrance of the recent tragedy in Pahalgam and in honor of Dr. Mohini Gehani, one of the strongest supporters of Sewa International in the United States.Throughout the evening, attendees were captivated by melodious performances at various intervals by Hemang Thakkar of the Rythm of Dreams group, adding a vibrant and celebratory atmosphere to the event. Thakkar was accompanied by a very talented flutist Anis Chandani and a female vocalist Vishruti Vyas.Sewa DFW Chapter Board of Advisors member and a community leader, Dilip Shah took the stage to announce and explain Sewa International's impactful Sewa Hindu Mobile Pantry project. Following this, the Chief Guest of the evening, Chandrakant Patel shared his insightful perspectives about why charity and community service are important. In his captivating speech he explained how Sewa International is different from other charities and his own firsthand experience with Sewa. He and his wife Surekha Patel were honored for their contributions by Sewa DFW Chapter Board of Advisors member Ranna and Dr. Rajani Jani.Chapter Co-Coordinator Mukul Saran then highlighted Sewa International's crucial family services initiatives. Mago, the Keynote Speaker at the gala, shared his inspiring words about community service after him and his wife Monika Mago being honored by Board of Advisors member Sunil and Shalini Maini.Dharmit Shah from UTD presented information on Sewa International's university scholarship projects, emphasizing the organization's commitment to education and empowering future generations. Sewa DFW Chapter Board of Advisors member Vaishali Thakkar served as the third speaker, further highlighting the collaborative spirit of Sewa International's community services.The evening concluded with a heartfelt vote of thanks delivered by Sewa DFW Board of Advisors member Dr. Varsha Shah, expressing appreciation to esteemed guests, attendees, donors, volunteers, and supporters who made the gala a resounding success.The funds raised at the gala will directly support Sewa International's ongoing projects, including the Sewa Hindu Mobile Pantry, family services, university scholarships, and other vital humanitarian initiatives both locally and globally.About Sewa International:Sewa International is a Hindu faith-based, non-profit organization that works in the areas of disaster relief, education, healthcare, and community development. Sewa International believes in the ancient Indian ethos of "Vasudhaiva Kutumbakam" – "The whole world is one family" and strives to serve humanity with love and compassion.





ఐ ఏసియా న్యూస్ www.iasianews.net
విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలకు
ఆన్‌లైన్ పక్షపత్రిక
ప్రకటనలకు సంప్రదించండి
Email: Krishnainews@gmail.com

# మనం కలిసికట్టుగా పని చేద్దాం

1వ పేజీ తరువాయి...

పెంచడమే కాకుండా సమీప నగరాల అభివృద్ధికి కూడా దారితీస్తుందన్నారు. పహల్గాం ఉగ్ర దాడి లక్ష్యాల్లో జమ్మూకశ్మీర్‌లో పర్యాటకాన్ని దెబ్బ తీయడం కూడా ఉన్న నేపథ్యంలో ఈ సూచన ప్రాధాన్యం సంతరించుకుంది. "ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీ, ప్రతి నగరం, ప్రతి రాష్ట్రమూ ప్రగతి సాధించడమే మన లక్ష్యం కావాలి. అప్పుడు దేశమంతా దానంతటదే వృద్ధి చెందుతుంది. గడువు లోపలే వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకుంటాం. ఆ దిశగా అభివృద్ధి పనుల వేగం మరింత పెంచుదాం. 140 కోట్ల పైచిలుకు భారతీయుల ఆకాంక్షలను నెరవేరుద్దాం" అని రాష్ట్రాలకు ప్రధాని పిలుపునిచ్చారు. భారత్‌లో పట్టణీకరణ శరవేగంగా సాగుతోందని గుర్తు చేశారు. కనుక నగరాలను సుస్థిరాభివృద్ధి, ఇన్నోవేషన్ల కలబోతగా, భవిష్యత్ అవసరాలకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం చాలా ఉందన్నారు. "మహిళా శక్తికి మరింత ప్రాధాన్యమివ్వాలి. అప్పుడే మనమంతా ఆశించిన విధంగా దేశప్రగతి సాధ్యపడుతుంది. శ్రామిక శక్తిలో మహిళలను మరింతగా భాగస్వాములను చేయాలి. అందుకు అనుగుణంగా చట్టాలు, విధానాలను రూపొందించుకోవాలి" అని మోదీ చెప్పారు.

నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో స్వర్ణాంధ్రపై ప్రజెంటేషన్ ఇచ్చారు ఏపీ సీఎం చంద్రబాబు. రాష్ట్రంలో ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని వివరించారు. ఏపీ ప్రతిపాదనలను ఇతర రాష్ట్రాలు పరిశీలించాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ సూచించారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశామని.. గూగుల్, ఎఐ టెక్నాలజీని వాడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తన ప్రజంటేషన్‌లో చంద్రబాబు వివరించారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో ఏపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్టు వెల్లడించారు. వికసిత్ భారత్ కల సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులను తాము ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తన ప్రజంటేషన్‌లో వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖను తీర్చిదిద్దనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. విశాఖకు గ్లోబల్ హంగులు అద్దేలా నాలుగు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించారు. విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నెన్స్ లో భాగంగా గూగుల్ ఎఐ వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చంద్రబాబు తెలిపారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానాన్ని ప్రవేశపెట్టబోతున్నట్టు స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక నిర్మూలనే తమ లక్ష్యమన్నారు. చంద్రబాబు ప్రజెంటేషన్‌పై పలువురు ప్రశంసలు కురిపించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఈ సమావేశంలో కొన్ని ప్రతిపాదనలు చేశారు. మూడు సబ్‌గ్రూప్‌లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అవి జీడీపీ వృద్ధి, జనాభా నిర్వహణ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగంపై దృష్టి పెడతాయని చెప్పారు. ఈ సబ్‌గ్రూప్‌లు వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడాన్ని స్పీడప్ చేస్తాయని తెలిపారు.

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 50 శాతానికి పెంచాలని తమిళనాడు, పంజాబ్ ముఖ్యమంత్రులు ఎం.కె.స్టాలిన్, భగవంత్ మాన్ డిమాండ్ చేశారు.




"రాష్ట్రాలకు 41 శాతం వాటా ఇస్తామని మాటిచ్చారు. కానీ 33.16 శాతమే ఇస్తున్నారు. తమిళనాడు దేశంలోకెల్లా అత్యంత పట్టణీకరణ చెందిన రాష్ట్రం. అమృత్ 2.0 పథకం కింద రాష్ట్రానికి ప్రత్యేక పట్టణీకరణ మిషన్‌ను మంజూరు చేయాలని ఎప్పటినుంచో కోరుతున్నాం. నమామి గంగ తరహాలో తమిళనాడులోని కావేరీ, వైగె తదితర నదుల ప్రక్షాళనకు ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేయాలి" అని స్టాలిన్ కోరారు. ఆ ప్రాజెక్టులకు పేర్లను ఇంగ్లీష్‌లోనే పెట్టాలన్నారు. పంజాబ్‌లో పాకిస్తాన్‌ను ఆనుకుని ఉండే ఆరు సరిహద్దు జిల్లాలకు ప్రత్యేక పారిశ్రామిక ప్యాకేజీ అందించాలని కేంద్రానికి మాన్ విజ్ఞప్తి చేశారు. సరిహద్దు ప్రాంతాల రైతులకు ఇస్తున్న ఎకరాకు రూ.10 వేల పరిహారాన్ని రూ.30 వేలకు పెంచాలన్నారు. సిక్కిం, పశ్చిమబెంగాల్‌లోని సిలిగురిలను కలుపుతూ ప్రపంచస్థాయి జాతీయ రహదారి నిర్మించాల్సిన అవసరం చాలా ఉందని సిక్కిం సీఎం ప్రేంసింగ్ తమాంగ్ అన్నారు.

పదేండ్లలో భారత ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధిని సాధించిందని మోదీ అన్నారు. 2014లో 10వ స్థానంలో ఉన్న భారత్ 2024 నాటికి 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది. ఇప్పుడు మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలనే లక్ష్యం ఉందని చెప్పారు. నీతి ఆయోగ్ 2023లో పది రంగాలకు సంబంధించిన విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించింది. ఇందులో ఆర్థిక వృద్ధి, సామాజిక అభివృద్ధి, స్థిరత్వం, సుపరిపాలన కీలకాంశాలుగా ఉన్నాయి. భారత్‌ను 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడం దీని లక్ష్యంగా పేర్కొన్నారు. భేటీ వివరాలను నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రమణ్యం మీడియాకు వెల్లడించారు. "వ్యవసాయం, విద్య, వైద్య రంగాలపై మరింతగా దృష్టి సారించాలని రాష్ట్రాలకు ప్రధాని సూచించారు. పెట్టుబడులను మరింతగా ఆకర్షించాలని, తద్వారా ఇతోధికంగా ఉపాధి అవకాశాలను సృష్టించాలని, అందుకోసం విధానపరమైన అడ్డంకులను తొలగించుకోవాలని హితవు పలికారు" అని చెప్పారు. భేటీలో పాల్గొన్న సీఎంలు, నేతలు ఆపరేషన్ సిందూర్‌ను ముక్తకంఠంతో సమర్థించారన్నారు.

# కడపగడపలో ఘనంగా టీడీపి మహానాడు





ఆంధ్రప్రదేశ్‌లోని కడప వేదికగా తెలుగుదేశం మహానాడు పండుగ భారీ ఎత్తున జరిగింది. టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలి వస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని టీడీపీ శ్రేణులు మహానాడు వేడుకలో పాలుపంచుకున్నారు. కార్యకర్తలకు, నేతలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కడపలో టీడీపీ హై కమాండ్ భారీ ఏర్పాట్లు చేసింది. మహానాడు సూపర్ సక్సెస్ అయిందని నాయకులు పేర్కొన్నారు. మహానాడు మొదటిరోజు చంద్రబాబు ప్రసంగంతో ముగిసింది. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించిన ఐదు అంశాలను మహానాడులో బలపరిచారు. క్లస్టర్ ఇన్‌చార్జి నుంచి పార్టీ మండల అధ్యక్షుడి వరకు తీర్మానాలపై మాట్లాడే అవకాశాన్ని టీడీపీ హైకమాండ్ కల్పించింది. కార్యకర్తలే పార్టీకి బలం, బలగం.. ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. టీడీపీకి ప్రతిపక్షం కొత్త కాదు.. అధికారం కొత్త కాదు.. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే నిలబడ్డామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ గుర్తు చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో కూడా మార్పు రావాలని లోకేష్ సూచించారు.

తెలుగుదేశం పార్టీ తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ అన్నారు. తెలుగువారు కష్టాల్లో ఉంటే ముందుండి అండంగా నిలబడే పార్టీ, పెదల కడుపు నిండా భోజనం పెట్టే పార్టీ టీడీపీ అన్నారు. పేదరికం లేని సమాజమే టీడీపీ లక్షమన్నారు.

"టీడీపీ పని అయిపోయిందని.. ఇక ఆ పార్టీ లేదని చెప్పిన వారు..ఇప్పుడు ఇళ్లలో కూర్చుని టీవీలు చూ స్తూ.. టీడీపీ పని అయిపోలేదని..ఈ పార్టీ మరింత దూకుడుగా ముందుకు సాగుతోందని.. తెలుసుకుంటున్నారు. ఇంతకన్నా పార్టీకి ఇంకేం కావాలి. ఇదంతా కార్యకర్తల కృషి.. వారి త్యాగాలకు నిదర్శనం అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మహానాడు తొలిరోజు సభకు మంత్రి పయ్యావుల కేశవ్ అధ్యక్షత వహించారు. తొలుత సభను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. దాదాపు గంటా 20 నిమిషాలకు పైగానే చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన సీమ అభివృద్ధి నుంచి గత ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చే వరకు జరిగిన అనేక పరిణామాలను వివరించారు. ముఖ్యంగా వైసీపీ హయాంలో పార్టీ ఎదుర్కొన్న సమస్యలను ఆయన ఏకరువు పెట్టారు. పార్టీ కోసం పట్టిన జెండా దింపకుండా.. ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా పల్నాడు జిల్లాకు చెందిన తోట చంద్రయ్య హత్యను ఆయన ప్రస్తావించారు. ప్రాణం పోతున్నా.. పార్టీ జెండాను.. పార్టీ నినాదాన్ని వదిలి పెట్టకుండా చివరకు ప్రాణాలు సైతం అర్పించిన తోట చంద్రయ్య పార్టీలోని ప్రతి నాయకుడికి.. కార్యకర్తకు కూడా స్ఫూర్తి మంతమని పేర్కొన్నారు. "చాలా మంది అన్నా.. ఇంకేముంది .. పార్టీ పని అయిపోందని. కానీ,.. పిడికిలి బిగించిన కార్యకర్తలు.. పార్టీని నిలబెట్టారు. అధికారంలోకి వచ్చే వరకు పట్టుబట్టి ముందుకు నడిచారు. అలాంటి ప్రతి ఒక్కరికీ.. మహానాడు వేదికగా.. అభినందనలు తెలుపుతున్నా." అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

తెలుగుదేశం పార్టీ మహానాడు పేరుతో సమావేశాలను ఇప్పటివరకు ఎన్నో నిర్వహించింది. ఆ పార్టీ 1983లో అధికారంలోకి రావడంతోనే అదే ఏడాది తొలిసారి జరిపింది. ఆ తరువాత మహానాడు ఉమ్మడి ఏపీలో ప్రతీ ఏటా ప్రతీ చోటా నిర్వహిస్తూ వస్తోంది. అయితే ఈసారి మహానాడు టీడీపీకి ప్రత్యేకమని చెబుతున్నారు. దానికి అనేక కారణాలు ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ వయసు ఈ రోజు అక్షరాలా 43 ఏళ్ళు. నారా లోకేష్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేనాటికి ఆయనని చూసి విపక్షాలు గేలి చేసేవి. పప్పు అని పేరు పెట్టి విమర్శించేవి. యువగళం పాదయాత్రతో జనంలోనూ పార్టీ జనంలోనూ పట్టు సాధించారు. దాంతో లోకేష్ భవిష్యత్తు నాయకుడు అన్న భావన టీడీపీలోనూ ఏపీలోనూ బలంగా ఏర్పడింది. ఈ నేపథ్యంలో జరుగుతున్న మహానాడు నారా లోకేష్‌కి చాలా ప్రత్యేకమైనదిగా చెప్పాలి. తనదైన సమర్థత చూపిస్తూ లోకేష్ అంది వచ్చారన్న ఆనందం అయితే బాబులో కనిపిస్తోంది. ఆయన ఉత్సాహపూరితంగా కొన్ని సందర్భాల్లో ఆవేశపూరితంగా చేసిన ప్రసంగం క్యాడర్‌కి కొత్త జోష్ ఇచ్చింది. ఇదంతా ఆయన తన కృషితో సాధించినది అని అంటున్నారు.

# గోవిందుని నిలయం... తిరుపతి పట్టణం

ఆధ్యాత్మికం



**తిరుపతి పేరు తెలియనివారు ఉండరు. ఈ పట్టణానికి మరోపేరు కూడా ఉంది. అదే గోవిందరాజపట్టణం. ఇక్కడే గోవిందరాజస్వామి కొలువై ఉన్నందున ఈ పట్టణానికి ఆ పేరు వచ్చి ఉంటుందని చెబుతారు. గోవిందరాజ స్వామి ఆలయానికి కూడా ఘనమైన చరిత్ర ఉంది. ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ఎందరో రాజులు ఆసక్తి చూపించారన్నదానికి నిదర్శనంగా శాసనాలు కనిపిస్తాయి. 12వ శతాబ్దానికి చెందిన చోళరాజులు మొదల్కొని, విజయనగర రాజుల వరకూ ఈ ఆలయ నిర్మాణంలో పాలుపంచుకున్నారు.**

పౌరాణిక, చారిత్రకగాథలతో పెనవేసుకుపోయి మారుతున్న నాగరికతతో హంగులు అద్దుకుని నేటి ఆధునిక పట్టణాలకు తీసిపోని రీతిలో తిరుపతి పట్టణం నేడు అభివృద్ధి చెందింది. వైవిధ్యభరితమైన నేపథ్యంతో సాక్షాత్తూ శ్రీ మన్నారాయణుడే గోవిందరాజస్వామిగా కొలువై ఉన్న ఈ తిరుపతి పట్టణం సందర్శనం అహ్లాదకరం. ప్రముఖ యాత్రాస్థలంగా పేరు పొందిన తిరుపతి పట్టణానికి ప్రతిరోజూ 50 నుంచి 70వేల మందికి పైగా యాత్రికులు వస్తుంటారు. వీరిలో రాష్ట్రానికి చెందిన వారే కాకుండా దేశవిదేశాల నుంచి కూడా భక్తులు వస్తుంటారు. తిరుపతి క్షేత్రాన్ని సందర్శించకపోయినా ఈ పేరు తెలియనివారు మాత్రం ఉండరు. చిత్తూరు జిల్లాలో ఉన్న ఈ తిరుపతి పట్టణం రేణిగుంట జంక్షన్‌కు ఆరు మైళ్ళ దూరంలో ఉంది. దీనిని దిగువ తిరుపతిగానూ, శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న కొండను ఎగువ తిరుపతిగానూ పేర్కొంటారు. చిత్తూరు జిల్లాలో ఉన్న ఈ తిరుపతి నగరం సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విలసిల్లుతోంది. రేణిగుంట వద్ద ఉన్న విమానాశ్రయం ఉంది.

దిగువ తిరుపతిలోని దేవాలయాలలో ముఖ్యమైనవి గోవిందరాజస్వామి ఆలయం. కోదండరామాలయం. గోవిందరాజస్వామి ఆలయ మహాద్వారగోపురం విజయనగర రాజుల కాలంలో నిర్మితమైనది. గర్భగృహంలో సున్నంతో చేసిన శయనమూర్తి అయిన శ్రీ గోవిందరాజస్వామి విగ్రహం నెలకొని ఉంది. గోవిందరాజ స్వామి తల కింద తలగడ (దీన్ని "కుంచెం" అని కూడా అంటారు) కనిపిస్తుంది. శ్రీనివాసుడు పంపిన ధనమంతా కొలిచికొలిచి అలిసిపోయి భార్యా పాదాలొత్తుతుండగా వెండికుంచం తలక్రింద పెట్టుకుని శయనించి ఉంటారు గోవిందరాజస్వామి. మహా గంభీరమైన విగ్రహం. నాభి నుండి ఉద్భవించిన పద్మంపై చతుర్ముఖ బ్రహ్మ, తూర్పువైపున లక్ష్మీదేవి స్వామి పాదాలకు ఉత్తరంగానూ, ఉత్తరం వైపున దక్షిణాభిముఖంగా భూదేవి విగ్రహాలున్నాయి. స్వామి పాదాలచెంత మధుకైటభులు అనే రాక్షసుల విగ్రహాలున్నాయి. గోవిందరాజస్వామికి అభిముఖంగా ధ్వజస్తంభం, బలిపీఠాలతోపాటు సమీపంలోని ఎత్తయిన చిన్న మంటపంలో ఆంజనేయస్వామిని ప్రతిష్ఠించారు. అలాగే గోవిందరాజస్వామి దేవాలయంలో ద్వారపాలకులతోబాటు వసంత మంటపం, నీరాళి మంటపం, చిత్రకూట మంటపం, కుంభహారతి మంటపం, లక్ష్మీదేవి మంటపాలు, కల్యాణమంటపం, యాగశాల, అద్దాలమహల్



నిర్మించబడ్డాయి.

క్రీస్తుశకం 1129-30 మధ్యకాలంలో రామానుజాచార్యులు శ్రీ గోవిందరాజస్వామి ఆలయాన్ని తిరుపతిలో నిర్మించి, స్వామివారిని ప్రతిష్ఠించినట్లు తెలుస్తోంది. విశాలమైన ఈ గోవిందరాజస్వామి ఆలయంలో అనేక గుళ్ళున్నాయి. ఇక్కడే బీబీ నాంచారమ్మ ఆలయం కూడా ఉంది.



## శ్రీ పార్థసారథిస్వామి దేవాలయం

ఇక్కడ ప్రధాన ఆలయంగా పార్థసారథి స్వామి మందిరాన్ని పేర్కొంటారు. తొలుత ఇక్కడ పార్థసారథి స్వామివారు ఉన్నారని, ఆయన పక్కనే పార్థసారథి మందిరానికి ఆనుకుని ఉత్తరంవైపున గోవిందరాజస్వామిని రామానుజాచార్యులవారు ప్రతిష్ఠించారని చెబుతారు. అందుకే గోపురాలన్నీ పార్థసారథి స్వామికి ఎదురుగా ఉంటాయి. ఈ మందిరం చాలా పురాతనమైంది. ఈ మందిరంలో గర్భగృహంతోబాటు అంతరాళం, ప్రదక్షిణా పథం, ముఖ మండపాలు ఉన్నాయి. శ్రీ పార్థసారథి స్వామితోబాటు రుక్మిణీ సత్యభామలు కూడా ఈ మందిరంలో భక్తులకు దర్శనమిస్తారు. శ్రీ పార్థసారథి స్వామికి ప్రతి రోహిణీ నక్షత్రంలో వైభవంగా తిరువీధి ఉత్సవం జరుగుతుంది. రామానుజాచార్యులు శ్రీ గోవిందరాజస్వామిని ప్రతిష్ఠించిన తర్వాత ఆలయం గోవిందరాజస్వామి ఆలయంగా ప్రచారంలోకి వచ్చింది.

## శ్రీ గోదాదేవి ఆలయం

గోదాదేవిని ఆండాళ్ అని, సూడిక్కుడుత్తనాచ్చియార్ అని కూడా పిలుస్తారు. గోవిందరాజస్వామి మందిరానికి దక్షిణం వైపు ముందుభాగంలోని చిత్రకూట మండపంలో గోదాదేవి ఆలయం కనిపిస్తుంది. ఈ మండపంలోని స్తంభాలు విజయనగర రాజుల శిల్ప రీతులతో కనిపిస్తాయి. గోవిందరాజస్వామి ఆలయం లోపల పోటు పక్కన తిరుమంగై ఆళ్వారు ఆలయం ఉంది. గోవిందరాజస్వామి, పార్థసారథి స్వామి, గోదాదేవి ఆలయాలకు దక్షిణాన శిల్ప శోభితమైన అనేక స్తంబాలతో నిర్మించబడిన కల్యాణ మండపం ఉంది. ఈ కళ్యాణ మండపంలోనే శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారు మనకు దర్శనమిస్తారు.

## మహాలక్ష్మీ దేవాలయం (బీబీనాంచారమ్మ ఆలయం)

ఈ ఆలయంలోని లక్ష్మీదేవిని పుండరీకవల్లి తాయార్ లేదా సానాచ్చియార్ అని కూడా పిలుస్తారు. బీబీ నాంచారమ్మ ఆలయంగా కూడా కొందరు భక్తులు కొలుస్తారు. రెండవ గోపురం లోపల దక్షిణం వైపు మహాలక్ష్మీ కొలువై ఉన్నారు.

మూడవ గోపురానికి తూర్పువైపున రామానుజాచార్యుల మేనమామ అయిన తిరుమలనంబి మందిరం ఉంది. శ్రీభాష్యకార సన్నిధి కూడా పక్కనే కనిపిస్తుంది. వాహనాల మండపానికి ఎదురుగా మధురకవి ఆళ్వారు సన్నిధి ఉంది. ఈ ఆలయంలోనే పరాశరభట్టారు అనందాళ్వారులు కూడా కొలువై ఉన్నారు. ఆలయం బయట శ్రీ వేదాంత దేశికులవారి సన్నిధి కనిపిస్తుంది. ఈ మందిరంలోని గర్భగృహగోడలు, ఆరుకుడ్య స్తంభాలు చోళశిల్ప రీతిలో కనిపిస్తాయి. గర్భగృహంలో వేదాంత దేశికులు కొలువైఉన్నారు. దీనికి సమీపంలోనే మణవాళమహాముని సన్నిధి కూడా ఉంది.

- టీజీఆర్





# చికాగోలో ఘనంగా ఆటా మాతృదినోత్సవం





అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) మే 10, 2025 శనివారంనాడు చికాగోలో అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. తల్లుల గొప్పతనాన్ని స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనేకమంది తల్లులు మరియు వారి పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకలు ఉల్లాసంగా, సంతోషభరితంగా సాగాయి. ఈ కార్యక్రమాన్ని మహిళా సమన్వయకర్తలు శిరీష వీరపనేని సాయిని నర్వాడే, సుచిత్ర రెడ్డి, సారిక రెడ్డి శెట్టి, సరిత చదలవాడ మరియు ఇతరులు కలిసికట్టుగా అత్యుత్తమంగా నిర్వహించారు. సాయిని సర్వాడే న్యూట్రిషనిస్ట్ తల్లుల ఆరోగ్యం కోసం పోషణ విలువలపై విశేషణాత్మకంగా మాట్లాడారు. అలాగే ఫిజియోథెరపిస్ట్ సరిత చదలవాడ తల్లుల సమగ్ర ఆరోగ్యంపై విలువైన విషయాలను పంచుకున్నారు. ఇద్దరు స్పీకర్లను అటా బృందం ప్రత్యేకంగా సన్మానించింది. కారక్రమంలో భాగంగా నిర్వహించిన ఆటలలో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. తదనంతరం ఆటపాటలతో కార్యక్రమాలు వచ్చినవారిని అలరించాయి. ఆటా కార్యదర్శి సాయినాథ్ బోయపల్లి, పాలకమండలి సభ్యులు వెన్ రెడ్డిరావి, ఆర్వీరెడ్డి, మహీధర్ ముస్కుల, రీజినల్ కో ఆర్డినేటర్లు పురుషోత్తం రెడ్డి, రాజ్ అడ్డగట్ల సమర్థతతోనూ, సహకారంతోనూ జరిగింది. కార్యక్రమ ఏర్పాట్లను విజయవంతంగా నిర్వహించిన మహేష్ కుమార్ చదలవాడ, లక్ష్మణ్ రెడ్డి తదితరులకు ఆటా నాయకత్వ బృందం ప్రత్యేక ధన్యవాదములను తెలియజేసింది.

## వర్జీనియాలో..

అమెరికా తెలుగు సంఘం (ఆటా) డీసీ కాపిటల్ విభాగం ఆధ్వర్యంలో మాతృదినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. పాటలు, నృత్యాలు, ఫ్యాషన్ షో తదితర సాంస్కృతిక కార్యక్రమాలను ఈ సందర్భంగా ఏర్పాటు చేశారు. వర్జీనియా రాష్ట్ర ప్రజాప్రతినిధులు జెన్నిఫర్ బొయ్కో, రీసెర్, జూలీ బ్రిస్మం, కారి లేబెల్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆటా అధ్యక్షుడు జయంత్ చల్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవల గురించి వివరించారు. కాన్సర్ జయించిన మహిళ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కూడా పిల్లలిని పెద్ద చేసిన తీరు ఒక మహిళ యొక్క జర్నీ ఆహుతులను



వర్జీనియాలో..

సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. సాంస్కృతిక కార్యక్రమాలను ఆటా మహిళా టీం సభ్యులు మంజూష నంపెల్లి, రుద్రా భీంరెడ్డి, సునీత యలము, శివాని రెడ్డి, పద్మజ బెవర, అర్చన, రమా తదితరులు పర్యవేక్షించారు. రీజినల్ కోఆర్డినేటర్స్ జీనత్ కుందూరు, పార్థ బైరెడ్డి, శేఖర్ సబ్బాని, లక్ష్మి ఈమని, ఆటా బోర్డు అఫ్ ట్రస్టీస్ విష్ణు మాధవరం, శ్రీధర్ బనాల, స్టాండింగ్ కమిటీ చైర్స్, అడ్వైజర్స్, సభ్యులు అనిల్ బోయినపల్లి, సుధీర్ దామిది, సతీష్ వడ్డీ, రమేష్ భీంరెడ్డి, వేణు నక్షత్రం, అనిత ముత్తోజు, నర్సింహా కొప్పుల, నరేందర్ చల్ల, పవన్ గుమ్మడల తదితరులు పాల్గొని సహకరించారు. పహల్గాం బాధితులకు, నీహాల్, సుదీక్ష కోనంకిలకు నివాళి అర్పించారు.

# సిఎఎ మాతృదినోత్సవ వేడుకలు విజయవంతం

మాతృమూర్తులను, మాతృ ప్రేమను గౌరవించే ఉద్దేశంతో ప్రారంభించిన మాతృ దినోత్సవ వేడుకలను, చికాగో ఆంధ్ర సంఘం వారు ఒక వినూత్నమైన పద్ధతిలో నిర్వహించారు. మే11న, %ఛీుజూవతీజఅశ్రీశ్రీవ% లోని %ఔఞ్షుశ్రీశీఅ% సరస్సు ఒడ్డున, ఆహ్లాదకరమైన వాతావరణంలో చికాగో ఆంధ్ర సంఘం వారి మాతృదినోత్సవ వేడుకలు కన్నుల పండుగలా జరిగాయి. చికాగో ఆంధ్ర సంఘం (సిఎఎ) 2025 అధ్యక్షులు శ్రీకృష్ణ మతుకుమల్లి, చైర్మన్ శ్రీనివాస్పెదమల్లు, ఉపాధ్యక్షులు తమిస్రా కొంచాడగారి స్వాగతంతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి చికాగో పరిసర ప్రాంతాల నుండి 200 మందికి పైగా మాతృమూర్తులు, వారి కుటుంబ సభ్యులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సౌమ్య బోజ్జ గారు నిర్వహించిన డాన్స్, ఆహ్వానితులను ఉర్రూతలూగించగా, కార్యక్రమానికి వచ్చిన ఆహ్వానితులందరూ చిన్న పెద్ద, ఆడ- మగ, అనే తేడా లేకుండా ఉత్సాహంగా పాల్గొని సౌమ్య గారితో పాటు తాము కూడా కాలు కదిపారు.

తదనంతరం నిర్వహించిన 5కె పరుగు పందెంలో, వయస్సుతో సంబంధం లేకుండా వచ్చిన వారు అందరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో, వివిధ విభాగాల్లో విజేతలైన వారిని సిఎఎ ధర్మకర్తలు, ఇతర కార్యవర్గ సభ్యులు మెడల్స్‌తో సత్కరించారు. సంస్థ యువ కార్యావర్గ సభ్యులు శ్రీయకొంచాడ, మయూఖ రెడ్డివారి గులాబీ పూలతో తయారు చేసిన పుష్ప గుచ్ఛాలను అందముగా అలంకరించగా, తర్వాత, కార్యక్రమానికి వచ్చిన మాతృ మూర్తులకు వారి వారి కుటుంబ సభ్యులతో ఈ పుష్ప గుచ్ఛాలను



అందించి తదనంతరము అందరితో మదర్స్ డే కేక్ కట్ చేయించారు. మురళీ రెడ్డివారి నేతృత్వంలోని బృందం, కార్యక్రమానికి విచ్చేసినవారికి అల్పాహారం సమకూర్చారు. హేమంత్ తలపనేని, చందు గంపాల, లోహిత గంపాల, వచ్చిన ఆహ్వానితులను వయస్సుల వారిగా నమోదు చేసుకుని పరుగు పందెం కోసం కావలసిన సంఖ్యలను కేటాయించారు. సంస్థ కార్యావర్గ సభ్యులు నరసింహ రెడ్డి, సాహితీ కొత్త గారు, శృతి కుచంపుడి గారు, శైలజ సప్ప గారు, గిరి రావు, రామరావు కొత్తమాసు, వీరపనేని నరసింహారావు, సంస్థ పూర్వాధ్యక్షులు శైలేష్ మద్ది, మాలతీ పద్మాకర్, శ్వేతా కొత్తపల్లి గారు వారి వారి కుటుంబ సభ్యులతో ఈ కార్యకర్మములో వివిధ విభాగాలలో పాల్గొని వారి సహకారముతో విజయానికి ఎంతో సహకరించారు. సునీత రాచపల్లి, అనురాధ గంపాల ఆధ్వర్యం లో హరిణి మేడ, ఉమా కొత్తమసు సహాయంతో చికాగో ఆంధ్ర ఫౌండేషన్ (సిఎఎఫ్), ద్వారా నడిచే వివిధ సేవాకార్యక్రమాల కోసం నిధులు స్వీకరించే ఉద్దేశంతో, కూరగాయ మొక్కలను, నోరూరించే వివిధ రకాల పచ్చళ్ళను విక్రయించి, వచ్చిన విరాళాలను సిఎఎఫ్ ఖాతాలో జమ చేశారు. టీమ్‌కి అండగా నిలిచినందుకు లిట్రస్టీలు ఉమాకటికి, దినకర్ కారుమూరి, ప్రసాద్ మరియు భార్గవి నెట్టెం, సుజాత అప్పలనేనిలికి హృదయపూర్వక ధన్యవాదాలు.

ఈ కార్యక్రమానికి సంస్థ ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ పెదమల్లు, 2025 ఉపాధ్యక్షులు తమిస్రాకొంచాడ, ఇతర కార్యవర్గ సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు విరివిగా పాల్గొని, కార్యక్రమం విజయవంతం కావడానికి తమ సహాయ సహకారాలను, తోడ్పాటును అందించారు.



# ఎపికి వస్తున్న జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీలతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థల ఆసక్తి చూపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుని వెనువెంటనే ప్రాజెక్టుల స్థాపనకు శ్రీకారం చుడుతున్నాయి. ఇప్పటికే కొన్ని సంస్థలు శంకుస్థాపనలు కూడా నిర్వహించగా మరి కొన్ని కంపెనీలు పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకుంటున్నాయి. 11 నెలల కాలంలో ఎస్ఐపీబీ ఇప్పటికి 6సార్లు సమావేశం కాగా, 76 ప్రాజెక్టులకు సంబంధించి రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. వీటి ద్వారా 4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. తాజాగా సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 6వ ఎస్ఐపీబీ సమావేశంలో 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.33 వేల కోట్లకుపైగా పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఈ పెట్టుబడుల ద్వారా దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.



ఈ సందర్భంగా సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 'రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముందుకు వచ్చి ఒప్పందాలు చేసుకున్న సంస్థలు ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపాలి. ప్రతి ప్రాజెక్టు పురోగతిని నిరంతరం ఫాలోఅప్ చేయాలి. ఆయా సంస్థల పెట్టుబడులు, క్షేత్రస్థాయి పనుల స్థితిగతులను తెలుసుకునేందుకు డాష్ బోర్డ్ తీసుకురావాలి. తద్వారా ఏ ప్రాజెక్టు ఏ స్థాయిలో ఉంది అనేది తెలుసుకోవచ్చు. పెట్టుబడులతో పాటు వచ్చిన ఉద్యోగాల వివరాలతో పోర్టల్ రావాలి. ఎస్ఐపీబీ సమావేశాల్లో కొత్త పెట్టుబడులకు ఆమోదం తెలపడంతో పాటు ఇప్పటికే ఆమోదం తెలిపి ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రోగ్రస్ వివరించాలి' అని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. టూరిజం ప్రాజెక్టుల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 'టూరిజం సెక్టార్‌లో హోటళ్లు, రూముల కొరత ఉంది. పెద్దఎత్తున హోటల్ రూమ్‌లు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుంది. 50 వేల రూమ్‌లు అందుబాటులోకి తేవాలి అనేది మన ముందున్న లక్ష్యం. హోటల్ రూమ్‌ల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారు. కారవాన్స్‌కు సంబంధించి పాలసీని కూడా సిద్ధం చేసి అమల్లోకి తేవడం ద్వారా కొత్త పర్యాటకులకు కొత్త అనుభూతి కలుగుతుంది. తద్వారా పర్యాటక ఆదాయం కూడా పెరుగుతుంది. రాష్ట్రంలో రద్దీగా ఉండే 21 దేవాలయాల్లో వసతి సౌకర్యం పెంచే చర్యలు తీసుకోవాలి. టెంట్లు (గుడారాలు) ఏర్పాటు చేసి వసతి కల్పించే ప్రాజెక్టులను ప్రారంభించాలి. అదేవిధంగా గోదావరి, కృష్ణా నదుల వద్ద నిర్వహిస్తున్న హారతుల కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక శోభ పెంచేలా చేపట్టాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.

## ఆంధ్రను టెక్ హబ్‌గా మారుస్తా: చంద్రబాబు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను రాష్ట్ర అభివృద్ధికి వినియోగించే దిశగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందడుగు వేశారు. నూతనంగా రూపుదిద్దుకుంటున్న రాజధాని అమరావతిని ఏఐ కేపిటల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో చర్యలు చేపట్టారు. అమరావతిలోని వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కొత్త భవనాలను ప్రారంభించిన సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. అమరావతితో పాటు విశాఖపట్నాన్ని ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేయాలని తమ యోచన అని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీ త్వరలో విశాఖలో అడుగుపెట్టబోతోందని ఆసక్తికరమైన విషయం వెల్లడించారు. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన కూడా వెలువడుతుందని చెప్పారు. గూగుల్ వచ్చేసరికి, విశాఖ డేటా ఎనలైటిక్స్‌లో ప్రపంచానికి కేంద్రబిందువుగా మారుతుందని చెప్పారు. ఏఐ ఆధారిత డేటా ఎనలైటిక్స్ విశాఖ నుంచి అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు అప్పట్లో ఐటీ ను ఎలా రాష్ట్ర అభివృద్ధికి మార్గంగా మలిచారు ఇప్పుడు అదే తరహాలో తన పాలనలోనే ఏఐ రంగానికి ప్రాధాన్యం ఇచ్చేందుకు చర్యలు చేపట్టారు.

ఇటీవల అమెరికా పర్యటనలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, గూగుల్, మైక్రోసాఫ్ట్ , టెస్లా, అబోడ్ వంటి దిగ్గజ సంస్థల అధికారులతో సమావేశమయ్యారు. ఏపీలో, ముఖ్యంగా విశాఖలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని వివరించి, రాష్ట్రం మీద వారి ఆసక్తిని పెంచారు. ఆ తర్వాత ఈ సంస్థల ప్రతినిధులు ఏపీని సందర్శించి, అమరావతి మరియు విశాఖపట్నం ప్రాంతాలను పరిశీలించారు. తాజా సమాచారం ప్రకారం, గూగుల్ నుంచి సానుకూల స్పందన వచ్చినట్టు చెబుతున్నారు. దీనితో చంద్రబాబు తాజాగా చేసిన ప్రకటన మరింత నమ్మకాన్ని ఇచ్చింది. గూగుల్ అడుగుపెడితే, మరోవైపు ఇతర టెక్ కంపెనీలు కూడా విశాఖ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది.



# హైదరాబాద్ ఐఐఎంఆర్‌లో అంతర్జాతీయ సిరిధాన్యాల కేంద్రం



హైదరాబాద్‌లోని ఇకార్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) ప్రాంగణంలో అంతర్జాతీయ సిరిధాన్యాల నైపుణ్య కేంద్రాన్ని (గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్) ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. మిల్లెట్స్ ప్రాధాన్యాన్ని పెంచే క్రమంలో భాగంగా మోదీ సర్కారు తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి మిల్లెట్స్ పరిశోధన కేంద్రాన్ని మంజూరు చేసిందని తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక కేంద్రం ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం రూ.250 కోట్లు మంజూరు చేసిందని, ఈ నిధుల మంజూరు విషయాన్ని కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తనకు రాసిన లేఖ ద్వారా తెలియజేశారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన భారతదేశం కోసం ఆహార, పోషకాహార భద్రతను సాధించే లక్ష్యంతో సిరిధాన్యాల ఉత్పత్తిని, వినియోగాన్ని ప్రోత్సహించే పీఎం శ్రీ అన్న యోజన (మిల్లెట్స్)లో భాగంగా ఈ చొరవ తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "ఈ నూతన అంతర్జాతీయ నైపుణ్య కేంద్రం ద్వారా ఐఐఎంఆర్‌లో జరుగుతున్న పరిశోధనలకు మరింత ఊతం లభిస్తుంది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన పరిశోధన ప్రయోగశాలలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, విస్తరణ కేంద్రాలను ఇక్కడ నెలకొల్పుతారు. ముఖ్యంగా తెలంగాణ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించి, సిరిధాన్యాల సాగును ప్రోత్సహిస్తారు. రైతులకు క్రమం తప్పకుండా శిక్షణ ఇవ్వడం, విలువ ఆధారిత ఉత్పత్తుల మార్కెటింగ్‌కు మద్దతు, ఈ రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు చేపడతారు," అని తెలిపారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా కూడా ఉన్న కిషన్ రెడ్డి, ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొంటూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

కేంద్ర వ్యవసాయ మంత్రి చౌహాన్ తన లేఖలో ఈ నైపుణ్య కేంద్రం యొక్క ప్రధాన ఉద్దేశాలను ప్రస్తావించారు. సిరిధాన్యాల జన్యు బ్యాంకును బలోపేతం చేయడానికి, పరిరక్షణ, నిర్దిష్ట లక్షణాల గుర్తింపు, పంట అభివృద్ధి కోసం సిరిధాన్యాల జీవవైవిధ్యాన్ని ఉపయోగించుకోవడానికి ప్రపంచస్థాయి జన్యు పదార్థాల మధ్యకాలిక నిల్వ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం వీటిలో ఒకటి. దిగుబడి, ఉత్పాదకతను పెంచడానికి సిరిధాన్యాల లక్షణాలు, విత్తనాలు, పంట అభివృద్ధి కోసం ఇది ప్రపంచ సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా





ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ నైపుణ్య కేంద్రం సిరిధాన్యాల కోసం పోషకాహార తృణధాన్యాల విశ్లేషణ, ఆహార భద్రత, నాణ్యత హామీ జాతీయ ప్రయోగశాలగా కూడా పనిచేస్తుంది. వ్యవస్థాపకత, ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల పెంపుదల కోసం సిరిధాన్యాల విలువ ఆధారిత శ్రేణికి అంతర్జాతీయ నైపుణ్య కేంద్రంగా కూడా ఇది సేవలందిస్తుందని కేంద్ర వ్యవసాయ మంత్రి తన లేఖలో వివరించారు

ఐ ఏసియా న్యూస్ www.iasianews.net
Online fortnightly magazine For NRIs (English, Telugu)
For Advertisements Contact:
Email: info@iasianews.net

# జూలై 4,5,6 తేదీల్లో నాట్స్ 'అమెరికా తెలుగు సంబరాలు'

ఫ్లోరిడా రాష్ట్రం టాంపాలో ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ 8వ ద్వైవార్షిక తెలుగు మహాసభలు "అమెరికా తెలుగు సంబరాలు" పేరుతో జూలై 4,5,6 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అమెరికాలో మునుపెన్నడూ లేని విధంగా తెలుగు పరిమళాలను వెదజల్లుతూ.. ఆధ్యాత్మిక, సాహితీ, కళ, సినిమా, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులతో ఈ సభలు ఉత్సాహంగా సాగనున్నాయని నాట్స్ 2025 సభల కన్వీనర్ గుత్తికొండ శ్రీనివాస్, నాట్స్ బోర్డు ఛైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, అధ్యక్షుడు మదన్ పాములపాటి, తదుపరి అధ్యక్షుడు మందాడి శ్రీహరిలు తెలిపారు. ఈ వేడుకల్లో దేవిశ్రీప్రసాద్, థమన్‌ల సంగీత విభావరి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. హిల్స్‌బరో నది ఒడ్డున డౌన్‌టౌన్ ఉన్న టాంపా కన్వెన్షన్ సెంటరు ఈ సంబరాలకు ఆతిథ్యం ఇవ్వనుంది. కథలు, కవితలు, పద్యాల పోటీలు, క్రీడా, సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తున్నట్లు సంబరాల కార్యవర్గం వెల్లడించింది. విజేతలకు నాట్స్ సంబరాల ప్రధాన వేదికపై బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఈ మహాసభలకు పలువురు ప్రముఖులు వస్తున్నట్లు వారు చెప్పారు. రామ్మోహన్‌నాయుడు, డా. పెమ్మసాని చంద్రశేఖర్, దగ్గుబాటి పురందేశ్వరి, అయ్యన్నపాత్రుడు, వంగలపూడి అనిత, కె.వి.రావు, కాసు ప్రసాదరెడ్డి, డా. ఎ.వి.గురవారెడ్డి, రాఘవేంద్రరావు, వెంకటేష్, సాయికుమార్, సుకుమార్, హరీష్ శంకర్, కనకాల సుమ, జయసుధ, మీనా, ఆమని, కావ్య థాపర్, నభా నటేష్, పూర్ణ, తనికెళ్ల భరణి, బీ.ఆర్.నాయుడు, చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి, హైపర్ ఆది తదితరులతో కూడిన అతిథుల బృందం ఈ సంబరాల్లో సందడి చేస్తారని నిర్వాహక కార్యవర్గం తెలిపింది. "ఇది మన తెలుగు సంబరం – జరుపుకుందాం కలిసి అందరం" అనే నినాదంతో నిర్వహించనున్న ఈ సంబరాల్లో అందరూ పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాస్, ప్రశాంత్, మదన్‌లు కోరారు. రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. sambaralu.org




## నాట్స్ డల్లాస్ విభాగం ఆధ్వర్యంలో ఫుడ్ డొనేషన్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ పేద దేశాల్లో పిల్లల ఆకలి తీర్చేందుకు ముందడుగు వేసింది. రిచర్డ్‌సన్ నగరంలో నాట్స్ డల్లాస్ విభాగం, ఫీడ్ మై స్టార్వింగ్ చిల్డ్రన్స్ సంస్థతో కలిసి తెలుగు చిన్నారులతో ఫుడ్ డోనేషన్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో నాట్స్ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అత్యద్భుత సేవాస్ఫూర్తిని ప్రదర్శించారు. దాదాపుగా 30 మంది పిల్లలు, పది మంది పెద్దలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మొత్తం 105 బాక్సులు ప్యాక్ చేయబడి, 22,680 భోజనాలు సిద్ధం చేశారు. ఈ ప్రయత్నం ద్వారా 62 మంది పిల్లలకు ఒక సంవత్సరం పాటు పోషకాహారం అందించగలిగే ఏర్పాటు జరిగింది. ఈ కార్యక్రమానికి నాట్స్ పూర్వ అధ్యక్షులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ బాపు నూతి , నాట్స్ డల్లాస్ చాప్టర్ జట్టు కోఆర్డినేటర్లు స్వప్న కాట్రగడ్డ, శ్రావణ్ నిడిగంటిలు నాయకత్వం వహించారు. నిర్వాహకులుగా సౌజన్య రావెళ్ళ, పావని నున్న వ్యవహరించారు. నాట్స్ డల్లాస్ చాప్టర్ అడ్వైజర్ సురేంద్ర ధూళిపాళ్ల ఇందులో కీలక పాత్ర పోషించారు. ఈ సేవా కార్యక్రమంలో నాట్స్ జాతీయ జట్టు నుండి రాజేంద్ర మాదాల, రవి తాండ్ర, కిషోర్ నారె, సత్య శ్రీరామనేని మరియు డల్లాస్ చాప్టర్ జట్టు నుండి సుమతి, శివ మాధవ్, బద్రి బియ్యపు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

"ఒక చిన్న సహాయం ఒక జీవితాన్ని మారుస్తుంది" అనే నినాదంతో నాట్స్ సేవా కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని, పిల్లల్లో సేవాభావాన్ని పెంపొందించటానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని నాట్స్ పూర్వ అధ్యక్షులు బాపు నూతి అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలకి పెద్దలకి, దాతలకు నాట్స్ డల్లాస్ చాప్టర్ కోఆర్డినేటర్లు స్వప్న కాట్రగడ్డ మరియు శ్రావణ్ నిడిగంటిలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డాలస్ చాప్టర్ టీం, సలహాదారు బృందం సభ్యుల సహకారం వల్ల ఈ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ అధ్యక్షులు మదన్ పాములపాటి హర్షం వ్యక్తం చేశారు.



## చికాగో, ఫ్రిస్కోలో వీధులను శుభ్రం చేసిన నాట్స్




సామాజిక బాధ్యత పెంచేలా ఉత్తర అమెరికా తెలుగు సంఘం అనేక కార్యక్రమా లు చేపడుతోంది. ఈ క్రమంలోనే చికాగోలో హైవే దత్తత కార్యక్రమాన్ని చేపట్టి హైవేను శుభ్రం చేసింది. చికాగో నాట్స్ విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన హైవేను శుభ్రం చేశారు. ఇలా తెలుగు విద్యార్థులు నాట్స్ ద్వారా చేసిన ఈ సామాజిక సేవకు అమెరికా ప్రభుత్వం నుంచి వాలంటీర్ అవర్స్ కూడా లభిస్తాయి. ఇవి విద్యార్థుల కాలేజీ ప్రవేశాలకు ఉపకరిస్తాయి. నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపాటి ఈ నాట్స్ హైవే దత్తత కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సాహించారు. పాండు చెంగలశెట్టి, ఈశ్వర్ వడ్లమనాటి, శ్రీనివాస్, దివాకర్ ప్రతాపుల, గోపాల్‌లకు నాట్స్ ధన్యవాదాలు తెలిపింది.

### ఫ్రిస్కో నగరంలో..

ఫ్రిస్కో నగరంలో ఫీల్డ్స్ పార్క్‌వేలో వీధులను నాట్స్ ఆధ్వర్యంలో శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలూ మరియు పెద్దలూ కలిపి 50 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరిలో అవగాహన పెంచే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 30 పౌండ్లకు పైగా చెత్తను సేకరించి, వీధిని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంపై దీనికి నిర్వాహకులుగా వ్యవహరించిన బద్రి బియ్యపు, కిరణ్ నారెలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత, హరిత ప్రపంచం పట్ల ప్రేమను పెంపొందించే లక్ష్యాలు నెరవేరుతాయని నాట్స్ పూర్వ అధ్యక్షులు బాపు నూతి అన్నారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా సంఘం కోసం పని చేయాలనే స్ఫూర్తి అందించగలిగామని నాట్స్ బోర్డ్ డైరెక్టర్ రాజేంద్ర మాదాల తెలిపారు. స్థానిక తెలుగు కుటుంబాలు తమ పిల్లలతో, కలిసి ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాట్స్ జాతీయ జట్టు నుండి రాజేంద్ర మాదాల, రవి తాండ్ర, కిషోర్ నారె, సత్య శ్రీరామనేని, డల్లాస్ చాప్టర్ జట్టు నుండి బద్రి బియ్యపు, కిరణ్ నారె, శివ మాధవ్, మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. అడాప్ట్ ఏ స్ట్రీట్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన వారిని నాట్స్ ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని నాట్స్ అధ్యక్షులు మదన్ పాములపాటి ప్రత్యేకంగా అభినందించారు.

## నాట్స్ ఆన్ మెయిన్ స్ట్రీట్ ఫుడ్ ప్యాంట్రీకి విరాళం

సాటి వారికి సాయం చేయడంలో ఎప్పుడూ ఉత్తర అమెరికా తెలుగు సంఘం ముందుంటుందనేది నాట్స్ మరోసారి నిరూపించింది. నాట్స్ ఫిలడెల్ఫియా విభాగం ఆధ్వర్యంలో తెలుగు వారు తమకు వీలైనంత విరాళాన్ని ఇచ్చి అలా వచ్చిన మొత్తాన్ని స్థానికంగా పేదల ఆకలి తీర్చే మన్న ఆన్ మెయిన్ స్ట్రీట్ ఫుడ్ ప్యాంట్రీకి విరాళంగా అందించారు. మొత్తం 8 వేల డాలర్లను ఈ ఫ్యాంట్రీకి నాట్స్ విరాళంగా అందించింది. నాట్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ హరినాథ్ బుంగటావుల నేతృత్వంలో ఈ వితరణ కార్యక్రమం జరిగింది. నిరుపేదలకు ఆకలి బాధలు లేకుండా చేయడంలో తమ వంతు సాయం చేయాలనే సంకల్పంతో తెలుగు వారు నాట్స్ ద్వారా ఈ విరాళాన్ని అందించారు. పేదల ఆకలి తీర్చే ప్రయత్నం చేసిన నాట్స్ ఫిలడెల్ఫియా విభాగాన్ని నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపాటి, నాట్స్ బోర్డ్ డైరెక్టర్ శ్రీధర్ అప్పసాని ప్రత్యేకంగా అభినందించారు.




ఐ ఏసియా న్యూస్ www.iasianews.net
Online fortnightly magazine For NRIs (English, Telugu)
For Advertisements Contact:
Email: info@iasianews.net

## హైదరాబాద్ మెట్రోకు హార్వర్డ్ యూనివర్సిటీ గుర్తింపు



హైదరాబాద్ మెట్రోరైల్‌కు మరో అరుదైన గౌరవం లభించింది. ప్రతిష్టాత్మకమైన హార్వర్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ మెట్రోపై పరిశోధన పత్రాన్ని సమర్పించింది. ప్రపంచంలోనే ఎంతో పేరొందిన అతిపెద్ద పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టు అంటూ అందులో ప్రముఖంగా ప్రస్తావించింది. హైదరాబాద్ మెట్రో రైల్‌కు ఐఎస్‌బీ, స్టాన్‌ఫర్డ్ వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల నుంచి ఇప్పటికే సముచితమైన గుర్తింపు లభించింది. మన మెట్రో విజయగాథను పరిశోధనా పత్రాలుగా ప్రచురించాయి. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక యూనివర్సిటీల్లో ఒకటైన హార్వర్డ్ యూనివర్సిటీ ఈ ప్రాజెక్ట్‌ను కేస్ స్టడీగా ఎంచుకొని, తమ హార్వర్డ్ బిజినెస్ రివ్యూ అనే జర్నల్‌లో "హైదరాబాద్ మెట్రో ఆలోచన నుంచి అమలువరకు: పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్‌లో ప్రపంచంలోని అతిపెద్ద మెట్రో రైల్ ప్రాజెక్ట్" అనే హెడ్డింగ్ తో రీసెర్చ్ పేపర్ ను పబ్లిష్ చేసింది. మెట్రో వ్యూహాత్మక నాయకత్వం, స్ట్రాటజిక్ ప్లానింగ్, బోల్డ్ డెసిషన్స్‌తో 2017 నాటికి ఫస్ట్ ఫేజ్ ను సక్సెస్‌ఫుల్‌గా పూర్తిచేశారు.

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రపంచంలోనే అతిపెద్ద పీపీపీ మెట్రో ప్రాజెక్ట్‌గా నిలిచి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌లో ఆదర్శంగా నిలిచిందని హార్వర్డ్ రిపోర్ట్ పేర్కొంది. మెట్రో ఎండీ ఎన్వీఎస్ఎస్ రెడ్డి స్ట్రాటజిక్ విజన్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని ఉపయోగించి ఈ ప్రాజెక్ట్‌ను అద్భుతంగా నడిపించారని తెలిపింది. ఈ ప్రాజెక్ట్ వల్ల హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గిందని, కాలుష్యం కంట్రోల్ అయ్యిందని, ప్రజలకు సురక్షితమైన, సమర్థవంతమైన ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం లభించిందని చెప్పింది. అలాగే, స్టేషన్ల చుట్టూ కమర్షియల్ డెవలప్‌మెంట్ జరిగి, ఆర్థిక వృద్ధి కూడా సాధ్యమైందని, ఇంతకు ముందు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బీ), స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలు కూడా హెచ్ఎమ్ఆర్ సక్సెస్ స్టోరీని తమ రివ్యూ రీసెర్చ్ పేపర్లుగా ప్రచురించాయి. తాజాగా, హార్వర్డ్ కూడా ఈ జాబితాలో చేరడంతో, హైదరాబాద్ మెట్రో రైల్ గ్లోబల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టలలో రికార్డ్ క్రియేట్ చేసింది.

# హైదరాబాద్‌లో కొత్త ఐటీ పార్క్‌ల ఏర్పాటుకు చర్యలు



హైదరాబాద్‌లో కొత్తగా ఐటీ పార్క్‌ల ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కంచ గచ్చిబౌలి భూములకు రెండు కిలోమీటర్ల దూరంలో అమెరికన్ కాన్సులేట్‌కు సమీపంలో ఒక కొత్త ఐటీ పార్క్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. దీంతోపాటు మరో పార్క్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. 'ఐటీ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో పెట్టుబడుల కోసం ప్రముఖ కంపెనీలు ముందుకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైటెక్ సిటీ తరహాలో నగర శివార్లలో కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేస్తాం. వీటి ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలపై అధికారులు అధ్యయనం చేస్తారని మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. 'పెట్టుబడులతో ముందుకొచ్చే పరిశ్రమలకు భూకేటాయింపులపై ఇప్పటివరకు ప్రత్యేక పాలసీ లేకపోవడంతో పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడుతున్నారు. అందుకే ప్రత్యేక పాలసీని రూపొందించి పెట్టుబడి, కల్పించే ఉద్యోగాల సంఖ్య ఆధారంగా భూమిని కేటాయిస్తాం. కొత్త ఐటీ పార్క్‌నుగోపన్ పల్లి సమీపంలో ఏర్పాటు చేయనున్నారు. గోపన్‌పల్లిలోని సర్వే నంబర్లు 127 నుంచి 173, 263 నుంచి 286 వరకు గల భూముల సరిహద్దులు, మ్యాప్‌లు ఉన్నాయి. ఈ ఐటీ పార్క్ గోపన్‌పల్లి-తెల్లాపూర్ ఔటర్ రింగ్ రోడ్డుకు, గోపన్‌పల్లిలోని విప్రో క్యాంపస్‌కు, తెల్లాపూర్‌కు సమాన దూరంలో ఉండనుంది. గోపన్‌పల్లి ఫ్లైఓవర్‌కు ఇది కేవలం ఒక కిలోమీటర్ దూరంలోనే ఉండనుంది. రెండు దశాబ్దాల క్రితమే ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూముల వివరాలను సేకరించారు. అయితే.. గోపన్‌పల్లి, గోపన్‌పల్లి తండా, వట్టినాగులపల్లి ప్రాంతాల్లో ఐటీ సంస్థల కార్యకలాపాలు గణనీయంగా పెరగడం, అలాగే అమెరికన్ కాన్సులేట్ కార్యాలయం ఇక్కడ ప్రారంభం కావడంతో ఈ భూములకు ప్రాధాన్యత పెరిగింది. గచ్చిబౌలి, గోపన్‌పల్లి ప్రాంతాల్లో రెండు అత్యాధునిక ఐటీ పార్క్‌లు ఏర్పాటైతే, ఐటీ, అనుబంధ రంగాల కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయని ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు. ఐటీ పార్కుల్లో పనిచేసే ఉద్యోగులకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు రవాణా సౌకర్యాలు కల్పిస్తాం.

నగరంలోని నలుమూలల నుంచి ఈ పార్కులకు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తాఈ పార్కుల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సాఫ్ట్‌వేర్ కంపెనీలకు అవకాశం కల్పిస్తాం'అని కూడా ఆయన చెప్పారు. గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, వట్టినాగులపల్లి, కోకాపేట, పుప్పాలగూడ ప్రాంతాల్లో ఐటీ కంపెనీలు, గేటెడ్ కమ్యూనిటీల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. గోపన్‌పల్లిలో ఏర్పాటు చేయబోయే కొత్త పార్క్‌లో భారీ సంఖ్యలో ఐటీ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది. ఈ మేరకు రెవెన్యూ అధికారులు 439.15 ఎకరాలలో మరోసారి సర్వే నిర్వహించి సరిహద్దులను ఖరారు చేసిన వెంటనే ఐటీ పార్క్ నోటిఫికేషన్, తదుపరి పనులు ప్రారంభమవుతాయి. మరోవైపు.. తెలంగాణ రాష్ట్రం భారీ ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందడానికి సిద్ధమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'ఫ్యూచర్ సిటీ'లో భాగంగా ఏకంగా వెయ్యి ఎకరాల్లో అత్యాధునిక ఎలక్ట్రానిక్ సిటీ (ఈ-సిటీ)ని ఏర్పాటు చేయనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు.

# హైదరాబాద్ మెట్రో విస్తరణ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మెట్రో రెండో దశలో భాగంగా 'బి' విభాగం కింద ప్రతిపాదించిన మూడు కారిడార్‌లకు సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలు (డీపీఆర్‌లు) సిద్ధమయ్యాయి. నార్త్‌సిటీలో ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి మేడ్చల్, శామీర్‌పేట్ రూట్‌లలో, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీలోని స్కిల్ యూనివర్సిటీ ఎఓవరకు మూడు కారిడార్‌లలో మెట్రో నిర్మాణానికి రెండో దశలోనే ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. మొదటి ఐదు కారిడార్‌లతో పాటు ఈ మూడు కారిడార్‌లను సైతం రెండో దశలో భాగంగా చేపట్టనున్నారు. మొదటి ఐదు కారిడార్‌ల డీపీఆర్‌లు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంతో నాలుగు నెలల క్రితమే కేంద్రానికి అందజేశారు. బి' విభాగం కింద ప్రతిపాదించిన ఈ మూడు కారిడార్‌ల డీపీఆర్‌లను సైతం రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంతో త్వరలో కేంద్రానికి పంపించనున్నట్లు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైల్ (హెచ్ఏఎంఆర్ఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన డీపీఆర్‌ల వివరాలను వెల్లడించారు. కేంద్రం నుంచి అనుమతి లభించిన వెంటనే పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. డీపీఆర్‌లను హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ బోర్డు ఈ నెల 8న ఆమోదించినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ మూడు కారిడార్‌ల నిర్మాణం పూర్తయ్యే నాటికి ప్రతిరోజూ సుమారు 3 లక్షల మందికి పైగా రాకపోకలు సాగించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2028 నాటికి రెండో దశలోని అన్ని రూట్లలో 10 లక్షల మందికి పైగా ప్రయాణించే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. జేబీఎస్ ప్యారడైజ్ స్టేషన్ వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో అతిపెద్ద మెట్రో హబ్‌ను నిర్మించనున్నారు. ఇక్కడి నుంచి శామీర్‌పేట్, మేడ్చల్ మార్గాల్లో మెట్రో విస్తరణ చేపట్టనున్నారు. ప్రయాణికులు ఒక కారిడార్ నుంచి మరో కారిడార్‌కు మారేందుకు స్కైవాక్ ఏర్పాటు చేస్తారు. జేబీఎస్ నుంచి మేడ్చల్ వరకు మొత్తం 24.5 కిలోమీటర్ల మార్గంలో 18 స్టేషన్లు అందుబాటులోకి రానున్నాయి. అలాగే జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు 22 కి.మీల కారిడార్‌లో 14 మెట్రో స్టేషన్లను ఏర్పాటు చేస్తారు. జేబీఎస్ – శామీర్‌పేట్, ఎయిర్ పోర్ట్ – ఫ్యూచర్ సిటీ మెట్రో రెండో దశ (బి) కారిడార్లకు డీపీఆర్‌లను రూపొందించినట్లు ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు.

ఐ ఏసియా న్యూస్
www.iasianews.net
Sujatha Broadcasting media

Vol: 07
Issue: 8
1 June - 2025

Editor, Publisher
**Dr. Krishna Puttaparthi**

News Editor
**Raja**

Graphics & Layout
**ashgraphics09@gmail.com**

Advisors
Subramanyam Jonnalagadda
Dr. Urimindi Narasimha Reddy
Dr. Ismail Penukonda
Ms. Anu Benakatti
Ms. Hyma Reddy
Ms Gomathy Periathiruvadi
Phanindra Gollapalli
Dr. Pankaj Jain

Address
Bedford,TX.
USA 76021
Email: info@iasianews.net

India
12-5-59, Padmaraag Apts.
Vijayapuri Colony, Tarnaka,
Secunderabad - 500017.

# యుకెలో ఘనంగా శ్రీవారి తెప్పోత్సవం



శ్రీ వెంకటేశ్వర బాలాజీ టెంపుల్ అండ్ కల్చరల్ సెంటర్ ఆధ్వర్యంలో 'తెప్పోత్సవాన్ని' ఇటీవల ఘనంగా, భక్తిశ్రద్ధలతో టెమ్స్ నదిపై బ్రే, మైదన్‌హెడ్ వద్ద నిర్వహించారు. వేద పారాయణం, భజనలు, సమూహిక అర్చనలతో ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిండిన ఈ వేడుకలకు వందలాది మంది భక్తులు హాజరయ్యారు. సుందరంగా అలంకరించబడిన తెప్పపై శ్రీ వెంకటేశ్వర స్వామి వారు శ్రీదేవి, భూదేవి సమేతంగా 'గోవింద గోవింద' నినాదాల మధ్య టెమ్స్ నదిలో విహరించారు. భారీగా హాజరైన భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని, రెండు విడతలుగా సాగిన ఈ భక్తి నౌక యాత్ర, బ్రిటిష్ వాతావరణంలో దక్షిణ భారతీయ ఆలయాల అనుభూతిని అందించింది. శ్రద్ధతో, సమగ్రంగా రూపొందించి ఈ ఉత్సవం భక్తి, సమాజ చైతన్యం, దైవానుగ్రహానికి అద్దం పట్టింది. ఈ అపూర్వ ఘట్టాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి ఆలయ నిర్వాహక బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

# న్యూయార్క్‌లో ఎన్ఎంఏసీసీ వేడుకలు

## ఇండియా వీకెండ్ పేరుతో సెప్టెంబర్ 12 నుంచి 14 వరకు



NITA MUKESH AMBANI CULTURAL CENTRE

న్యూయార్క్ నగరంలోని లింకన్ సెంటర్‌లో భారతీయ కళలు ఉట్టిపడేలా నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ (ఎన్ఎంఏసీసీ) ఇండియా వీకెండ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ వేడుక 2025 సెప్టెంబర్ 12 నుంచి 14 వరకు జరగనుంది. భారతీయ కళల వారసత్వం, సంప్రదాయ నృత్యాలు, సంగీతం, ఫ్యాషన్, వంటకాలు.. వంటి ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు ఇందులో ఉండనున్నాయని నిర్వాహకులు తెలిపారు. భారతీయ సంస్కృతులను ప్రపంచ వేదికపై ప్రదర్శించనున్నారు. రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్మన్ నీతా అంబానీ మాట్లాడుతూ.. "నీతా ముకేశ్ అంబానీ కల్చరల్ సెంటర్ ఇండియా వీకెండ్'ను న్యూయార్క్‌లో నిర్వహించడం పట్ల ఎంతో ఉత్సాహంగా ఉంది. భారతీయ సాంస్కృతిక వారసత్వమైన కళలు, క్రాఫ్ట్స్, సంగీతం, నృత్యం, ఫ్యాషన్, ఆహారం, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఈ ఈవెంట్‌ను ఏర్పాటు చేశాం. ప్రపంచంలో ఉత్తమమైన వాటిని భారత్‌లో ప్రదర్శించడం, ఇండియాలో ఉత్తమమైన వాటిని ప్రపంచం ముందుకు తీసుకెళ్లడం ఎన్ఎంఏసీసీ ముఖ్య ఉద్దేశం. ఈ ప్రయాణంలో 'ఇండియా వీకెండ్' తొలి అడుగుగా మారబోతోంది. భారతీయ స్ఫూర్తిని ప్రపంచ ఐకానిక్ వేదికల్లో ఒకటైన లింకన్ సెంటర్‌లో నిర్వహించబోతున్నాం. మన గొప్ప సంప్రదాయాలు, వారసత్వాన్ని న్యూయార్క్‌కు, ప్రపంచానికి చూపించబోతున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది" అని నీతా అంబానీ పేర్కొన్నారు. ఎన్ఎంఏసీసీ ఇండియా వీకెండ్‌లో భాగంగా 'గ్రాండ్ స్వాగత్'తో ఈ మూడు రోజుల వేడుక ప్రారంభం కాబోతుంది. ఇది ఆహ్వానితులకే పరిమిత మైన వేడుక. భారతీయ ప్రముఖ డిజైనర్ మనీశ్ మల్హోత్ర నేతృత్వంలో స్వదేశ్ ఫ్యాషన్ షో ఏర్పాటు చేశారు. మిచెలిన్ స్టార్ చెఫ్ వికాస్ ఖన్నా ఆధ్వర్యంలో భారతీయ వంటలను రుచిచూపించనున్నారు. సెప్టెంబర్ 12న డేవిడ్ హెచ్.కోచ్ థియేటర్‌లో భారతదేశ గొప్ప నాటక ప్రదర్శన అయిన "ది గ్రేట్ ఇండియన్ మ్యూజికల్: సివిలైజేషన్ టు నేషన్"ను తొలిసారిగా అమెరికాలో ప్రదర్శించనున్నారు. ఈ భారీ నాటక ప్రదర్శన క్రీస్తు పూర్వం 5 వేల సంవత్సరాల నుంచి స్వాతంత్రం వచ్చిన 1947 వరకు భారత దేశ చరిత్రను ఇది తెలుపుతుంది. నృత్యం, కళలు, ఫ్యాషన్, సంగీతం అన్నీ దీనిలో మిళితమై ఉంటాయి. ఈ నాటక ప్రదర్శనలో 100 మంది కంటే ఎక్కువ కళాకారులు తమ ప్రదర్శనలతో అలరించనున్నారు. గ్రేట్ ఇండియన్ బజార్‌లో భాగంగా భారతీయ ఫ్యాషన్, వస్త్రాలు, రచులు, ఆరోగ్యం, సంగీతం వాటిని ఆస్వాదించవచ్చు. ప్రతిరోజు భజనలు, జపాలు, గీత పఠనాలు మూడు రోజులపాటు ఉండనున్నాయి. వెల్‌నెస్ నిపుణుడు ఎడ్డీ స్టెర్న్ నేతృత్వంలో యోగా వర్క్ షాప్‌లు, షియామక్ దావర్ బృందంతో హై ఎనర్జిటిక్ బాలీవుడ్ డ్యాన్స్ సెషన్‌లు సైతం ఉన్నాయి. ఇక ఈ మూడు రోజులపాటు వేడుకల్లో రెండో రోజు భారత్‌కు చెందిన ప్రముఖ నేపథ్య గాయకులు శంకర్ మహదేవన్, శ్రేయా ఘోషల్ తదితరులు తమ గాత్రంతో అలరించనున్నారు.

# హైదరాబాద్ విస్తరణ... ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి చర్యలు

హైదరాబాద్ పరిధి మరింత విస్తరించనున్నది. నిర్మాణాత్మకమైన, ప్రణాళికాబద్ధమైన మహానగరంగా హైదబాద్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. అందులో భాగంగానే హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) పరిధిలో త్వరలో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో దీనిపై చర్చించి ఆమోదించే అవకాశముంది. మరోవైపు రంగారెడ్డి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఫోర్త్ సిటీ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) శరవేగంగా అడుగులు వేస్తోంది. జూన్ నుంచి ఎఫ్‌సీడీఏ కార్యకలాపాలు ప్రారంభించనుంది. ఫ్యూచర్ సిటీలో ఓపెన్ ప్లాట్ లేఔట్లు, నివాస, వాణిజ్య భవన నిర్మాణాల అనుమతులతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు ఎఫ్‌సీడీఏ అనుమతులు మంజూరు చేయనుంది. వీటితో పాటు పరిశ్రమలు, ఐటీ మరియు ఆరోగ్య సంరక్షణ ప్రాజెక్ట్‌లకు భూ కేటాయింపుల బాధ్యత కూడా ఎఫ్‌సీడీఏనే నిర్వహించనుంది. ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఉన్న నగరాన్ని కోర్ అర్బన్గా, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ట్రిపుల్ ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని సెమీ అర్బన్గా విభజిస్తారు. మిగతా ప్రాంతాన్ని రూరల్ తెలంగాణగా పరిగణిస్తారు. ఈ మేరకు సెమీ అర్బన్ వరకు సమగ్రమైన మాస్టర్ ప్లాన్ రూపొందించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు. దీంతో ఔటర్ రింగ్ రోడ్డు వరకు –సుమారు 2 వేల చదరపు కిలోమీటర్లు జీహెచ్ఎంసీ పరిధిలోకి రానుంది.



ఔటర్ నుంచి ట్రిపుల్ ఆర్ కు వెలుపల మరో 5 కిలోమీటర్ల వరకు హెచ్ఎండీఏ పరిధి పెరగనుంది. ప్రస్తుతం 7 జిల్లాలు, 7,257 చదరపు కిలోమీటర్లు ఉన్న హెచ్ఎండీఏ పరిధి.. 11,000 చదరపు కిలోమీటర్ల నుంచి 12,000 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించనున్నట్టు అంచనా. ఇప్పుడు 70 మండలాలు, 1,000 గ్రామపంచాయతీలు, 8 కార్పొరేషన్లు, మరో 38కి పైగా మున్సిపాలిటీలు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్నాయి. కొత్తగా ట్రిపుల్ ఆర్ వరకు పరిధి పెరగనున్న నేపథ్యంలో మరో 4 జిల్లాల పరిధిలోని 32 మండలాలు కొత్తగా చేరుతాయి. దీంతో 11 జిల్లాలు, 106 మండలాలు, 1,400లకు పైగా గ్రామాలతో హెచ్ఎండీఏ పరిధి భారీగా పెరుగుతుంది. మంత్రివర్గసమావేశంలో ఆమోదం లభించిన వెంటనే జీవో విడుదలఅవుతుందని హెచ్ఎండీఏ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

ట్రిపుల్ ఆర్ తర్వాత 5 కిలో మీటర్ల వరకు హెచ్ఎండీఏ పరిధి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో రోడ్లు, ప్రజా రవాణా సదుపా యాలు, మౌలిక సదుపాయాల విస్తర ణకు ఇప్పటికే లీ అసోసి యేషన్ ఆధ్వర్యంలో అధ్యయనం కొనసాగుతోంది. రీజినల్ రింగ్ రోడ్డును అనుసంధానం చేసే రేడియల్ రోడ్ల నిర్మాణానికి సైతం హెచ్ఎండీఏ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. ఔటర్రింగ్ రోడ్డు (రావిర్యాల) నుంచి రీజినల్ రింగ్ రోడ్డు (ఆమనగల్లు) వరకు రేడియల్ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టింది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మెట్రో విస్తరణపైన కూడా దృష్టి సారించింది. లీ అసోసియేషన్ రూపొందించే కామన్ మెబిలిటీ ప్లాన్ సమగ్ర నివేదిక త్వరలో వెలువడనుంది.

హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు, భవిష్యత్తులో నిర్మించే ప్రాంతీయ వలయ రహదారి (ఆర్ఆర్ఆర్) మధ్యలో లాజిస్టిక్ హబ్ల నిర్మాణానికి మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) యోచి స్తోంది. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖకు ప్రతిపాదనలు పంప నున్నట్లు తెలిసింది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మహాన గరం చుట్టూ ప్రజారవాణా సౌకర్యాలు పెంచడమే కాకుం డా, లాజిస్టిక్ హబ్లు ఎంతో ఉపయోగ పడనున్నాయి. హైదరా బాద్ మెట్రో పాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ తాజాగా రూపొందిస్తున్న మాస్టర్ ప్లాన్లో లాజిస్టిక్ హబ్ల నిర్మాణానికి వీటికి పెద్దపీట వేయనుంది. ఔటర్ రింగ్ రోడ్డు, ఆర్ఆర్ఆర్ మధ్య అనుసంధానికి రేడియల్ రోడ్లు, గ్రిడ్ రోడ్లు లాంటివి అందుబాటులోకి రానున్నాయి. ఈ రెండు రహదారుల మధ్యలో ప్రజా రవాణాతో పాటు లాజిస్టిక్ హబ్ లు వస్తే భవిష్యత్తులో సరుకు రవాణా మరింత సులువుగా సౌకర్య వంతంగా మారు తుంది. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో మంగల్ పల్లి, బాటసింగారంలో లాజిస్టిక్ హబ్లను ఇప్పటికే పీపీపీ పద్ధతిలో నిర్మించారు. ఇవి విజయవంతంగా నడుస్తుండ టంతో మరికొన్ని చోట్ల నిర్మిం చాలని హెచ్ఎండీఏ అధికారులు గతంలోనే నిర్ణ యించారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో భారీఎత్తున వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు ఊపందు కోనున్నాయి. పలు జాతీయ, రాష్ట్ర రహదారులతో ఔటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానమై ఉంది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంపై విపరీతమైన ట్రాఫిక్ ఒత్తిడి పడుతోంది. ఈ నేపథ్యంలో లాజిస్టిక్ హబ్ లు చాలా అవసరమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో తెలంగాణలో ఫోర్త్ సిటీ అభివృద్ధి అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శివార్లలోని ఆమన్‌గల్, ఇబ్రహీంపట్నం, కడ్తాల్, కందుకూరు, మహేశ్వరం, యాచారం, మంచాల్ 7 మండలాలోని 56 రెవెన్యూ గ్రామాలు ఎఫ్‌సీడీఏ పరిధిలోకి తీసుకొచ్చారు. కొత్త అనుమతులు, ఆమోదాలను నిలిపివేయడం, మార్గదర్శకాలపై స్పష్టత లేకపోవడంతో రియల్ ఎస్టేట్ డెవలపర్లు, భూ యజమానులలో అనిశ్చితి ఏర్పడింది. దీంతో అథారిటీ ఏర్పాటు వేగంగా జరిగినా.. రెండు నెలల పాటు కార్యకలాపాల నిర్వహణ జరగలేదు. దీంతో ఆయా ప్రాంతాలలో స్థిరాస్తి ప్రాజెక్ట్‌లు, అభివృద్ధి పనుల్లో జాప్యం ఏర్పడింది.

మార్చి వరకూ ఫ్యూచర్ సిటీ ప్రాంతాలలో భవనాలు, లేఔట్ల అనుమతులను హైదరాబాద్ మెట్రోపాలిటన్ అభివృద్ధి అథారిటీ (హెచ్ఎండీఏ), స్థానిక సంస్థలు మంజూరు చేశాయి. తాజాగా ప్రభుత్వం అధికారాన్ని కార్యాచరణలోకి తీసుకురావడంపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఎఫ్‌సీడీఏ పరిధిలో లేఔట్లు, నిర్మాణ అనుమతుల అధికారాలను హెచ్ఎండీఏ (%ఎణహీూ%) నుంచి ఎఫ్‌సీడీఏ కమిషనర్‌కు బదిలీ చేశారు. దీంతో శ్రీశైలం హైవే వెంబడి ఉన్న ఈ ఫ్యూచర్ సిటీలో పట్టణ మరియు పారిశ్రామిక విస్తరణతో పాటు ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి వీలు కలగనుంది.

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా పోలీసు స్కూల్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీల పేర్ల తరహాలోనే ఫ్యూచర్ సిటీకి కూడా జాతీయ స్థాయిలో గౌరవం పొందేలా ఫ్యూచర్ సిటీని 'భారత్ ఫ్యూచర్ సిటీ'గా పేరు మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు తెలిసింది.



# ఎన్టీఆర్ వార్ 2



బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న భారీ స్పై థ్రిల్లర్ చిత్రం 'వార్ 2' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. 2019లో హృతిక్ నటించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'వార్'కు సీక్వెల్‌గా రాబోతుంది. హృతిక్ మరోసారి రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించనుండగా, ఎన్టీఆర్ ఈ ఫ్రాంచైజీలో ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. మొదటి భాగం ఘన విజయం సాధించడంతో, ఈ సీక్వెల్‌పై సినీ ప్రేమికుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. చిత్రంపై ఉన్న బజ్ కారణంగా.. 'వార్ 2' తెలుగు వెర్షన్ కోసం భారీ ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, 'వార్ 2' తెలుగు హక్కుల కోసం నిర్మాతలు రూ. 85 కోట్ల నుంచి రూ. 120 కోట్ల వరకు ధర పలుకుతున్నారట. బాలీవుడ్ నటి కియారా అద్వానీ 'వార్ 2'లో కథానాయికగా నటిస్తోంది. యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 14న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా విడుదల కానుంది.

# ప్రభాస్ చిత్రాలకు విడుదల గండం



ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్. టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. 'బాహుబలి', 'సాహెూ', 'రాధేశ్యామ్' సినిమాల కోసం చాలా ఏళ్లు సమయం కేటాయించిన ప్రభాస్ తదుపరి సినిమాలను చాలా స్పీడ్‌గా చేయాలని అనుకున్నాడు. అందుకోసం బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు కమిట్ అయ్యాడు. ఏడాదికి రెండు, వీలుంటే మూడు సినిమాలను విడుదల చేయాలని ఆశ పడ్డాడు. అభిమానులతో చాలా సార్లు ఏడాదికి రెండు మూడు సినిమాలు చేస్తాను అంటూ హామీ ఇచ్చిన విషయం తెల్సిందే. కానీ దర్శకులు అందుకు సహకరించాలని అన్నాడు. అన్నట్లుగానే ఆయనకు దర్శకుల నుంచి సహకారం అందడం లేదు. రాజాసాబ్ సినిమా గత ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉన్నా ఇప్పటి వరకు విడుదల కాలేదు. ఆ మధ్య 'రాజాసాబ్' సినిమాను ఏప్రిల్‌లో కచ్చితంగా విడుదల చేస్తామని మేకర్స్ బలంగా చెబుతూ వచ్చారు. కానీ సినిమా షూటింగ్‌తో పాటు, వీఎఫ్ఎక్స్ వర్క్ కూడా పూర్తి కాలేదు. దాంతో విడుదల వాయిదా వేయాల్సి వచ్చింది. ఏప్రిల్‌లో మిస్ అయినా సమ్మర్ చివరి వరకు సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందని అంతా ఆశించారు. కానీ ఈ ఏడాది చివరికి సినిమాను వాయిదా వేశారనే వార్తలు వస్తున్నాయి. సినీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం 2025 డిసెంబర్‌కి సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడానికి చాలా సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ లోపు ప్రభాస్ నటిస్తున్న మరో సినిమా ఫౌజీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. సీతారామం దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఫౌజీ సినిమాను స్పీడ్‌గా షూటింగ్ చేస్తున్నారు. అన్ని అనుకున్నట్లుగా జరిగితే సినిమా ఇదే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. రాజాసాబ్ సినిమా మాత్రం 2025 డిసెంబర్‌లో కూడా వచ్చే వరకు అనుమానమే అంటూ కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభాస్ ఏడాదికి రెండు మూడు సినిమాలు చేయాలని ఎంతగా ప్రయత్నాలు చేసినా, ప్రేక్షకుల ముందుకు ఏడాదికి రెండు మూడు సినిమాలను తీసుకు రావాలని భావించినా కూడా సాధ్యం కావడం లేదు. ఇతర హీరోలు మెల్లగా సినిమాలు చేస్తూ ఏడాదికి ఒకటి లేదా రెండేళ్లకు ఒకటి సినిమాను చేస్తున్నారు. కానీ ప్రభాస్ మాత్రం ఒకే సారి రెండు మూడు సినిమాలు చేస్తున్నా కూడా ఏదో ఒక సమస్య కారణంగా ఆలస్యం అవుతోంది.

# వెంకటేశ్, త్రివిక్రమ్ కాంబినేషన్ రెడీనా?





ఇటీవల 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్నాడు నటుడు విక్టరీ వెంకటేశ్. ఈ చిత్రం దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి వెంకీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా అనంతరం తన తదుపరి సినిమా విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు వెంకీ. ఇప్పటికే పలు కథలు విన్న ఆయన, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో కలిసి పనిచేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. చాలా కాలంగా ఈ ప్రాజెక్ట్ గురించి చర్చలు జరుగుతుండగా, తాజాగా ఇది ఖరారైనట్లు సమాచారం.ప్రస్తుతం దర్శకుడు త్రివిక్రమ్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారు. ఇటీవలే వెంకటేశ్‌తో కలిసి కథా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అన్నీ అనుకున్న ప్రకారం జరిగితే, ఈ ప్రాజెక్ట్ ఈ ఏడాది చివరిలో సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ప్రముఖ నిర్మాత ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించనున్నట్లు సమాచారం. అయితే, ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వెంకటేశ్ మరియు త్రివిక్రమ్ కలయికలో వస్తున్న తొలి సినిమా కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వెంకటేశ్ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి సూపర్ హిట్ చిత్రాలకు త్రివిక్రమ్ రచయితగా పనిచేశారు. వింటేజ్ వెంకటేశ్‌ను మళ్లీ చూడబోతున్నామంటూ వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అలరించే వార్తలు.. అందాల బొమ్మలు.. ఆకట్టుకునే కథనాలు..
విదేశాల్లో నివసిస్తూ మాతృరాష్ట్రంపైనే మనస్సు పెట్టుకున్న
ఎన్నారైల కోసం
ప్రత్యేకమైన వార్తా విశేషాలు.. వారి కార్యక్రమాలు.. వారు చేస్తున్న సేవలతో
విదేశాల్లో ఉన్న భారతీయులు ముఖ్యంగా మన తెలుగువారికి ఉపయోగపడే వార్తలు, విశేషాలతోపాటు... జన్మభూమితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ... అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు అవసరమైన సమాచారాన్ని అందించే దిక్సూచి...
ఇందులో...
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వార్తలు
దేశ.. విదేశ వార్తలు • సినిమా కబుర్లు
యాత్రా స్థలాలు... వాటి విశేషాలు
అసోసియేషన్స్ వేడుకలు.. కళలు... పండుగలు
బిజినెస్ న్యూస్... రాజకీయ రథనాలు
ఇలా ఎన్నో విశేషాలతో మీ ముందుకు వస్తోంది...
ఐ ఏసియా న్యూస్ www.iasianews.net
సంప్రదించండి
Email: info@iasianews.net